బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం, 12 నవంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

హైదరాబాద్‌లో నకిలీ బర్త్ సర్టిఫికెట్ల దందా



మిగతా 3లో..



తమ్మిడికుంట చెరువు విస్తీర్ణం 30 ఎకరాలకు పెంపు..





- నాగార్జునకు సీఎం రేవంత్ ప్రశంసలు
- 14 ఎకరాలకు కుంచించుకుపోయిన చెరువును 30 ఎకరాలకు విస్తరించామని వెల్లడి..
- హీరో నాగార్జునపై అభినందనలు..
- మూసీ పునరుజ్జీవనానికి త్వరలో తొలి దశ పనులు ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 11:

హైదరాబాద్‌లోని చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొంతమందికి నష్టం జరిగినా.. భవిష్యత్ తరాలకు మేలు కలగాలనే ఉద్దేశం తో తమ్మిడికుంట చెరువును అభివృద్ధి చేశామని తెలిపారు. ఒకప్పుడు 14 ఎకరాలకు కుంచించుకుపోయిన చెరువు విస్తీర్ణాన్ని ప్రస్తుతం 30 ఎకరాలకు పెంచినట్లు వెల్లడించారు. బుధవారం మాదాపూర్‌లో పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును సీఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా సినీ నటుడు అక్కినేని నాగార్జున సేవలను సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. చెరువు అభివృద్ధి కోసం నాగార్జున మంచి మనసుతో ముందుకొచ్చి రెండు ఎకరాల భూమిని ప్రభుత్వానికి అందించారని తెలిపారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలోనూ

ప్రకృతి కరువు కాదు.. పాలకుల వికృతి కరువు



- రైతుల కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం..
- రేవంత్‌పై కేటీఆర్ ఫైర్
- రైతు కూలీలకు 36 నెలలకు రూ.36 వేల ఆర్థిక సాయం ఇవ్వాలి..
- రైతుబంధు బకాయిలు విడుదల చేయాలి..
- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను మళ్లీ గెలిపించాలని పిలుపు

నిర్మల్, నవంబర్ 11: రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. రైతులకు ధైర్యం చెప్పడం చేతకాని ముఖ్యమంత్రికి తన గద్దం గురించి ఆందోళన ఎందుకని ప్రశ్నించారు. నిర్మల్‌లో

మిగతా 3లో..

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు భారీ ఏర్పాట్లు..



- రూ.120 కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి
- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో పోటీలు..
- సుమారు 7 వేల మంది క్రీడాకారుల రాక..
- ఇప్పటికే 11 స్టేడియాలు సిద్ధం, మరో ఐదు చోట్ల పనులు కొనసాగింపు

హైదరాబాద్, నవంబర్ 11:

తెలంగాణ వేదికగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026ను విజయవంతంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికా రులను ఆదేశించారు. క్రీడాకారులు, కోచ్‌లు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసర మైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.బుధవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరగనున్న ఈ క్రీడా పోటీలకు సుమారు 7 వేల మంది క్రీడాకారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో క్రీడా వేదికలు, వసతి, రవాణా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.120 కోట్లు కేటాయించినట్లు సంజయ్ జాజు వెల్లడించారు. ఇప్పటికే 11 స్టేడియాలను

మిగతా 3లో..

కృష్ణా, గోదావరి జలాలపై తప్పుడు ప్రచారం ఉత్తమ్



- కాంగ్రెస్ పాలనలో పెరిగిన సాగు విస్తీర్ణం, ధాన్యం ఉత్పత్తి
- 2027 జనవరి 31 నాటికి జనంపాడు ఎత్తిపోతల పథకం పూర్తి

హైదరాబాద్, నవంబర్ 11: తెలంగాణకు చెందిన కృష్ణా, గోదావరి జలాలను ఏపీకి తరలిస్తున్నారంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. కరువు, రైతుల సమస్యలపై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కృష్ణా, గోదావరి జలాల వినియోగం పెరిగిందని తెలిపారు. సాగు విస్తీర్ణం, వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లలోనూ మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పారు.ధాన్యం సేకరణ ద్వారా రైతులకు ఇప్పటివరకు సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించామని, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో నగదు జమ చేస్తున్నామని వెల్లడించారు. సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.

జనంపాడు ఎత్తిపోతల పథకం పూర్తి

జనంపాడు ఎత్తిపోతల పథకాన్ని 2027 జనవరి 31 నాటికి పూర్తి చేసి 15 గ్రామాల్లోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు.పంపులు, మోటార్లు చేరాయని, పంప్‌హౌస్ నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. డిసెంబర్ చివరి నాటికి పంప్‌హౌస్ పనులు,

మిగతా 4లో..

కోర్టుకు హాజరుకావాల్సిందే!



- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు ఆదేశాలు..
- కోర్టు ధిక్కరణ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన పిటిషన్ కొట్టివేత..
- రంగనాథ్‌తో పాటు శంషాబాద్ తహసీల్దార్‌ను కూడా హాజరుపరచాలని డీజీపీకి ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 11:

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కోర్టు ధిక్కరణకు సంబంధించిన కేసులో ఆయనతో పాటు శంషాబాద్ తహసీల్దార్‌ను కూడా కోర్టు ముందు హాజరుపరచాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.కోర్టు సమన్లు జారీ చేసినప్పటికీ విచారణకు హాజరుకాకపోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ నేపథ్యంలో రంగనాథ్, శంషాబాద్ తహసీల్దార్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే వారి అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది.వచ్చే మంగళవారం జరిగే విచారణకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు శంషాబాద్ తహసీల్దార్ తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది.

2029 లక్ష్యంగా 'పరివర్తన' రాజకీయం!



- ఏపీ రాజకీయాల్లో విజయసాయి రెడ్డి కొత్త పార్టీ ప్రకటన
- జగన్‌కు రాజకీయ సవాలా? కూటమికి కొత్త పరీక్షా?
- ఓట్ల చీలిక వ్యూహమా? ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చకు తెర

మిగతా 2లో..

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

- కొత్త తరానికి రాజకీయాల్లో అవకాశం కల్పించాలి
- విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలి.. డబ్బుకు ఓటు అమ్ముకోవద్దు
- బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నవంబర్ 11:

హైదరాబాద్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అభ్య ర్థులను గెలిపించాలని ఆపార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పట్టభద్రులకు విజ్ఞప్తి చేశా రు. రాజకీయాల్లో కొత్త తరానికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని, విద్యావం తు లు తమ ఓటు విలువను గుర్తించి ఆలోచనా త్మకంగా నిర్ణయం తీసుకోవాలని సూచిం చారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాల యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ కొల్లూరితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాంగ్రెస్ ఫ్యూజ్ ఎగిరిపో యిందని వ్యాఖ్యాని స్తూ, రాజకీయాల్లోనూ కొత్త వారికి అవకాశం కల్పించాలని పిలుపు నిచ్చా రు. అధికార పార్టీతో పాటు నిద్రావస్థలో ఉన్న ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేందుకు గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను ఉపయోగించుకోవాలని అన్నారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ స్థానం నుంచి ఆకాశ్ కొల్లూరిని, నల్గొండ--ఖమ్మం--వరంగల్ స్థానం నుంచి డాక్టర్ శ్రీకాంత్ గౌడ్‌ను గెలిపించాలని కోరారు. తమ అభ్యర్థులిద్దరూ ఉన్నత విద్యావంతులని, ప్రజా సమస్యలపై పోరాడాలనే సంకల్పం కలిగిన వారని వివరించారు.



డబ్బుకు ఓటు అమ్ముకోవద్దు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు డబ్బులు తీసుకొని ఓట్లు వేస్తారన్న

మిగతా 4లో..

జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు



- నగరంలో ప్రక్రియ పూర్తయ్యాక జిల్లాల జర్నలిస్టులకు కేటాయింపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ

మిగతా 2లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

కామారెడ్డి హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం



- మూడేళ్ల పాలనలో బీసీలకు తీరని అన్యాయం:
- రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 11:
కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని బీసీ నాయకులు విమర్శించారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్, బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 'కామారెడ్డి హామీలు-దగాపడ్డ బీసీలు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ. చిరంజీవులు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ, బీసీల సంక్షేమానికి ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. మూడేళ్లలో రూ.60 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా, సుమారు రూ.33 వేల కోట్లే కేటాయించిందని, అందులోనూ రూ.6 వేల కోట్లకు మించి ఖర్చు చేయలేదని ఆరోపించారు.బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా కేంద్రానికి పంపి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పుకుందని విమర్శించారు.మాజీ డీజీపీ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ, బీసీలు హక్కుల కోసం ఉద్యమించడంతో పాటు ఎన్నికల్లోనూ ప్రత్యక్షంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో పోటీ చేయాలని సూచించారు.మాజీ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ కులాలకు అతీతంగా బీసీలు ఐక్యంగా పోరాడాలని అన్నారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక చైర్మన్ చిన్నరాములు ముదిరాజ్ కూడా హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు.సోషల్ జస్టిస్ పార్టీ అధ్య క్షుడు చామకూరరాజు ఎన్నికల్లో బీసీలు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విజయసాయి రెడ్డి కొత్త పార్టీతో ఏపీ రాజకీయాల్లో చర్చ



- 2029 ఎన్నికలే లక్ష్యంగా పరివర్తన రాజనీతి పార్టీ
- జగన్‌కు సవాలా? ఓట్ల సమీకరణాల్లో మార్పా?

అమరావతి, నవంబర్ 11 : మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి 'పరివర్తన రాజనీతి పార్టీ' ప్రకటనతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. 2029 ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలని ఆయన ప్రకటించారు.రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం చూపిస్తామని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. తాను ఎవరికీ అమ్ముడు పోలేదని, ఎవరి చేతిలోనూ కీలుబొమ్మను కాదని చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

వైసీపీపై ప్రభావం ఉంటుందా?

వైఎస్సార్‌సీపీలో గతంలో కీలక పాత్ర పోషించిన విజయసాయి రెడ్డి కొత్త పార్టీ ఏర్పాటు చేయడం ఆ పార్టీ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. వైసీపీలో అసంతృప్తితో ఉన్న నేతలు, ప్రత్యామ్నాయం కోరుకునే వర్గాలు ఆయన వైపు మొగ్గు చూపుతాయా అన్నది చూడాలి.ఓట్ల చీలికపై చర్చ..కొత్త పార్టీ వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, వైసీపీ సంప్రదాయ ఓటర్లు, తటస్థ ఓటర్ల మద్దతు ఎలా మారుతుందన్న చర్చ మొదలైంది.ఈ పార్టీఏ రాజకీయ పక్షానికి లాభం చేకూరుస్తుందో ఇప్పుడే చెప్పలేము.

పార్టీ నిర్మాణమే కీలకం..

కుల, మతాలకు అతీతమైన రాజకీయాలు, యువతకు ప్రాధాన్యత, ప్రత్యామ్నాయ నాయకత్వం వంటి అంశాలను విజయసాయి రెడ్డి ముందుకు తెస్తున్నారు. ఈ లక్ష్యాలను కార్యాచరణలోకి తీసుకురావడం, రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరించడం ఆయన ముందున్న సవాళ్లు.పార్టీ సిద్ధాంతాలు, నాయకుల చేరికలు, క్షేత్రస్థాయి నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాటం ఆధారంగానే దాని భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. 2029 ఎన్నికల నాటికి ఏపీ రాజకీయాలపై ఈ పార్టీ ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

- మరో 400 రోవర్ల ఏర్పాటు..
- పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 11: హైదరాబాద్, నవంబర్ 11: రాష్ట్రంలో భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ రెండు పథకాల పురోగతిపై బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని సూచించారు.భూ రీసర్వే ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో పర్యటించి రైతుల భూ సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన తర్వాత అభ్యంతరాలు తెలియజేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో చాటింపు నిర్వహించి ప్రజలకు సమాచారం అందించాలని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 708 రోవర్లతో భూ రీసర్వే కొనసాగుతోందని, మరో వారం రోజుల్లో అదనంగా 400 రోవర్లను అందు బాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గంలోని 141 రెవెన్యూ గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు. ఈ అనుభవాల ఆధారంగా ప్రామాణిక కార్యాచరణ విధానంలో (ఎస్ఓపీ) అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని చెప్పారు.రెవెన్యూ, అటవీ భూముల మధ్య సరిహద్దుల నిర్ధారణతో పాటు 22ఏ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. రీసర్వే పనితీరులో నల్గొండ, ఖమ్మం జిల్లాలు మంచి పురోగతి సాధిస్తున్నాయని ప్రశంసించగా, నిజామాబాద్ జిల్లాలో పనుల వేగంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై కూడా మంత్రి సమీక్షించారు. ఇప్పటికే ప్రారంభమైన గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, హనుమకొండ జిల్లాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి అవసరమైన భూములను వెంటనే గుర్తించాలని సూచించారు. 2బీహెచ్‌కే ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు.

రైల్వే ప్రయాణికులే టార్గెట్..

- వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్థులు అరెస్ట్!
- రైల్వే ప్రయాణికులే టార్గెట్.. వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్థులు అరెస్ట్!
- రూ.2.88 లక్షల విలువైన 19 గ్రాముల బంగారు బిళ్లలు, సెల్‌ఫోన్ స్వాధీనం
- ఆరు కేసులను ఛేదించిన సికింద్రాబాద్ జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు



హైదరాబాద్, నవంబర్ 11:
రైల్వే స్టేషన్లు, రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్థులను సికింద్రాబాద్ జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.2.88 లక్షల విలువైన 19 గ్రాముల బంగారు బిళ్లలతో పాటు మోటరోలా సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆరు దొంగతనం కేసుల దర్యాప్తులో ఈ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.

ప్రయాణికులు నిద్రిస్తుండగా చోరీలు

పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా దబీల్‌పూర్‌కు చెందిన కేఆర్ ముత్యాలు అలియాస్ కరోలా ముత్యాలు (25), మల్కాజిగిరికి చెందిన శ్రీరామ సాయికుమార్ అలియాస్ సైకో సాయి (26), సికింద్రాబాద్ తుకారాంగేట్ బోయా బస్తీకి చెందిన గౌరి కిశోర్ శశాంత్ (30) స్నేహితులు.సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆరు దొంగతనం కేసులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారి నేర చరిత్రతో పాటు వరుస దొంగతనాలకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.నిందితుల వద్ద నుంచి రూ.2.88 లక్షల విలువైన 19 గ్రాముల బంగారు బిళ్లలు, ఒక మోటరోలా సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు సిబ్బందికి రైల్వే ఐజీ అభినందనలు

రైల్వే ఎస్పీ వై. సాయి శేఖర్, డీఎస్పీ ఎస్.ఎన్. జావెద్ పర్యవేక్షణలో పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి కేసును ఛేదించారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ బి. సాయిశ్వర్ గౌడ్, ఎస్సైలు సుబ్బారెడ్డి, మాధవ్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ భవానీ శంకర్ సరస్వత్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని రైల్వే ఐజీపీ కె. రమేష్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులు ప్రకటించారు.రైల్వే స్టేషన్లు, రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ విలువైన వస్తువులు, మొబైల్ ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో GHMC జాతీయ అవార్డు





- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 11:
స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) అవార్డు అందుకుంది.న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, GHMC కమిషనర్ ఆర్వీ కర్ణన్, HMDA కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అవార్డును స్వీకరి ంచారు. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, ప్రజల భాగస్వా మ్యం అంశాల ఆధారంగా నగరాల పనితీరును అంచనా వేశారు.

స్వచ్ఛతలో హైదరాబాద్ ప్రస్థానం

GHMC 2017లో ఓడీఎఫ్, 2019లో ఓడీఎఫ్+ంహోదా సాధించింది. 2021లో రాష్ట్రంలో తొలిసారిగా వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ పొందింది. 2023, 2024 లోనూ ఈ గుర్తింపును కొనసాగించింది. 2024 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల విభాగంలో ఆరో ర్యాంకు సాధించింది.

10,500 మార్కులతో మూల్యాంకనం

2025-26 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 10,500 మార్కులతో పది విభాగాల్లో నగరాల పనితీరును పరిశీలించారు. చెత్త వేరు చేయడం, సేకరణ, రవాణా, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య సదుపాయాలు, కార్మికుల సంక్షేమం, పౌరుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చారు.స్వచ్ఛ షెహర్ జోడీ కార్యక్రమంలో భాగంగా +ంవీజ మంథని, చేర్యాల మున్సిపాలిటీలకు మెంటార్‌గా వ్యవహరిస్తోంది. ఈ అవార్డు నగర ప్రజలు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికుల కృషికి గుర్తింపుగా అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యా సంస్కరణలు



- వచ్చే విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి వరకు కొత్త విధానం
- విద్యా సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 11: విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలో విద్యా రంగంలో సమగ్ర సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి వరకు కొత్త విద్యా విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో నిర్వహించిన విద్యాశాఖ సమీక్షలో సీఎం మాట్లాడుతూ, నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ విద్య, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విద్య ఉండాలని సూచించారు.10వ తరగతి తర్వాత విద్యార్థులు చదువు మానేయకుండా 12వ తరగతి వరకు విద్య అందిం చడంపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ మార్పులతో జూనియర్ కళాశాలల లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ, పదవీ విరమణ ప్రయోజనాల్లో ఎలాంటి నష్టం కలగనివ్వబోమని హామీ ఇచ్చారు.

శాశ్వత భవనాల్లోనే వసతి గృహాలు

సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగకూడదని సీఎం స్పష్టం చేశారు. శాశ్వత భవనాల నిర్మాణా నికి చర్యలు చేపట్టాలని, పాఠ శాలలు, హాస్టళ్లలో మరుగుదొడ్లు, నిరంతర నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు.


యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణం

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మా ణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచిం చారు. డిజిటల్ పరికరాలు, క్రీడా సామగ్రి, వంటగది పరికరాల కొనుగోలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

ఐటీఐలు, యూనివర్సిటీల ఆధునికీకరణ

ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చిన తర్వాత విద్యార్థుల నమోదు, ఉద్యోగ అవకాశాలు పెరి గాయని సీఎం పేర్కొన్నారు. ఇదే తరహాలో పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునికీకరించాలని ఆదేశిం చారు. యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ఇతర ప్రొఫెసర్ల నియామకాలను వేగవంతం చేయాలని సూచించారు. సమీక్షలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీతో వైఎస్ షర్మిల భేటీ



- కుమార్తె వివాహానికి ఆహ్వానం.. ఏపీ రాజకీయాలపై చర్చ
- చంద్రబాబు, లోకేష్, పవన్‌కూ పెళ్లి ఆహ్వానం: షర్మిల

న్యూఢిల్లీ, నవంబర్ 11 : ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. తన కుమార్తె అంజలి రెడ్డి వివాహానికి హాజరుకావాలని భర్తతో కలిసి రాహుల్‌ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించినట్లు షర్మిల తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ బలహీనపడిందని, పార్టీని ప్రజల్లోకి తీసుకె ళ్లేందుకు మరింత మద్దతు అవసరమని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో హింస చోటుచేసుకోవడం ఆందోళనకర మని వ్యాఖ్యానించారు. టీడీపీ తర్వాత అత్యధిక వార్డులను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు.ఏపీకి విభజన హామీలు అమలు కాకపోవడానికి బీజేపీతో పాటు ఆ పార్టీతో పొత్తులో ఉన్న పార్టీలే కారణమని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ మినహా రాష్ట్రంలోని ఇతర పార్టీలు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.తన కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను కూడా ఆహ్వానిస్తానని వెల్లడించారు.

హైదరాబాద్ జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు



- నగరంలో ప్రక్రియ పూర్తయ్యాక జిల్లాల జర్నలిస్టులకు కేటాయింపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ

హైదరాబాద్, నవంబర్ 11:
హైదరాబాద్‌లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనా రాయణ నేతృత్వంలోని ప్రతినిధిబృందం బుధవారం సచివాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక ఆరోగ్య పథకం అమలు చేయాలని ప్రతినిధులు కోరారు. దీని పై స్పందించిన మంత్రి, ముందుగా హైదరాబాద్‌లో పనిచేస్తున్న జర్న లిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారిమోతేవెంకట్‌రెడ్డి,రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్ పాల్గొన్నారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

సంపాదకీయం

ప్రకృతి కరువు కాదు.. పాలకుల వికృతి కరువు



నిర్వహించిన రైతు గర్జన సభలో కేటీఆర్ మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కరువు పరిస్థితుల కారణంగా వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన ప్రతి వ్యవసాయ కూలీకి నెలకు రూ.వెయ్యి చొప్పున 36 నెలలకు రూ.36 వేల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే నాలుగు విడతల రైతుబంధు నిధులు విడుదల చేయాలని, కరువు నేపథ్యంలో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేయాలని కోరారు. ఇంకా మిగిలిపోయిన రైతు రుణమాఫీని కూడా తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు సాగునీరు, విద్యుత్ అందిస్తామనే భరోసా కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు. రైతులు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం, ధైర్యం కోసం ఎదురుచూస్తుంటే ముఖ్యమంత్రి మాత్రం స్పందించడం లేదన్నారు. యూరియా కొరత, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, రైతుబంధు, రైతుబీమా పథకాల అమలులో సమస్యలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు.

తెలంగాణకు కేంద్రం నిధులేవి?

తెలంగాణలో ఓట్లు కావాలి, సీట్లు కావాలి కానీ రాష్ట్రానికి నిధులు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రధాని మోదీ మనసులో తెలంగాణకు చోటు లేదా అని నిలదీశారు. బీజేపీ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రధాని నివాసం ముందు ధర్నా చేయాలని సవాల్ విసిరారు. మూడేళ్లలో బీజేపీ వల్ల తెలంగాణకు జరిగిన ప్రయోజనాలేమిటో చెప్పాలని ప్రశ్నించారు.
ఆదిలాబాద్‌లోని సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు కింద విక్రయిస్తున్నా బీజేపీ నాయకులు స్పందించడం లేదని విమర్శించారు. నిర్మల్ జిల్లాకు రావాల్సిన నవోదయ విద్యాలయం కూడా రాలేదన్నారు. పక్క రాష్ట్రాలకు కరువు బృందాలు వెళ్తున్నా తెలంగాణలోని కరువు పరిస్థితులు కేంద్రానికి కనిపించడం లేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు, తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకని ప్రశ్నించారు.

ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 90 శాతం పూర్తయిన పాలమూరు ప్రాజెక్టును పక్కనపెట్టారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.పట్టిసీమ ద్వారా చంద్రబాబు నీటిని ఎత్తిపోస్తుంటే, కన్నెపల్లి వద్ద పంపులను ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. సదర్‌మాట్ బ్యారేజీని కూడా సరిగ్గా వినియోగించుకోవడం లేదన్నారు. శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్‌ను ఉపయోగించుకుని ఉంటే నిర్మల్ జిల్లాలో కరువు పరిస్థితులు ఉండేవి కావని అభిప్రాయపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన వికృతి కరువని వ్యాఖ్యానించారు.

కేసీఆర్ పాలనలో రైతులకు భరోసా

తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ నాయకత్వం వహిస్తానని ప్రకటించిన గడ్డ నిర్మల్ అని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 46 వేల చెరువులకు పునరుజ్జీవం కల్పించారని, రైతులకు నిరంతర విద్యుత్ అందించారని, రైతుబంధు ద్వారా 11 విడతల పెట్టుబడి సాయం అందించారని వివరించారు.
రైతుబీమా పథకం ద్వారా రైతు కుటుంబాలకు భరోసా కల్పించారని, గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారని పేర్కొన్నారు. గిరిజన గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, గిరిజన రిజర్వేషన్లను ఆరు శాతం నుంచి పది శాతానికి పెంచడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారని తెలిపారు.

సంక్షేమ హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామన్న హామీ అమలు కాలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములను విక్రయిస్తూ ఆదాయం సమకూర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీడీ కార్మికులకు పెన్షన్లు అందించడం, బీడీ పరిశ్రమపై జీఎస్టీ విధింపును వ్యతిరేకించడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కేసీఆర్ పాలనలో పేదలు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు గుర్తించాలని కేటీఆర్ కోరారు. రైతులు, వ్యవసాయ కూలీలు, గిరిజనులు, బీడీ కార్మికులు, విద్యార్థులు, పేదల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శిస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సభలో నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్ కిషన్ రెడ్డి, మాజీ మంత్రులు జోగు రామన్న, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప, దుర్గం చెన్నయ్య, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, హన్మంత్ షిండే, గంప గోవర్ధన్,జాజులసురేందర్,బీఆర్ఎస్‌జనరల్‌సెక్రటరీ జీవన్‌రెడ్డి, నాయకులు నల్లా వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

30 ఎకరాలకు పెంపు..

ఆయన హీరోగా నిలిచారని కొనియాడారు. చెరువుల పునరుద్ధరణకు సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.హైదరాబాద్‌ను ఒకప్పుడు రాక్స్ అండ్ లేక్స్ సిటీగా పిలిచేవారని గుర్తుచేసిన సీఎం.. నగరంలో మొత్తం 1,372 చెరువులు ఉండగా, వివిధ కారణాలతో వాటిలో సుమారు 50 శాతం కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల ఆక్రమణల కారణంగా వర్షాలు కురిసినప్పుడు రోడ్లు, కాలనీలు నీటమునుగుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితిని మార్చేందుకు చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి చేసి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.మూసీ నది ప్రక్షాళనపై కూడా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. వందేళ్ల క్రితమే మూసీ వరదల నుంచి హైదరాబాద్‌ను రక్షించేందుకు నిజాం ప్రభుత్వం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నిర్మించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం మూసీ నది తీవ్ర కాలుష్యానికి గురైందని, దాని ప్రభావంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకే మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్ల డించారు.మూసీ ప్రక్షాళనలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని సీఎం హామీ ఇచ్చారు. త్వరలోనే తొలి దశ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మూసీ నది సుందరీకరణ మాత్రమే కాకుండా, నదికి పునరుజ్జీవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మానికి రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షాలు కూడా సహకరించాలని కోరారు. చెరువుల అభివృద్ధితో నగరంలో లేక్ ఎకానమీని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు భారీ ఏర్పాట్లు..

సిద్ధం చేశామని, మరో ఐదు స్టేడియాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి క్రీడా వేదికకు అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జ్‌గా నియమించనున్నట్లు చెప్పారు. దీనివల్ల ఏర్పాట్ల పర్యవేక్షణ మరింత సమర్థంగా సాగుతుందని పేర్కొన్నారు.క్రీడాకారుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి క్రీడా వేదిక వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, టాయిలెట్ల పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.హైదరాబాద్‌తో పాటు హనుమకొండ, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. ఆయా జిల్లాల్లో అధికారులు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు వెక్కిళ్లు ఇచ్చిన రేవంత్ సర్కార్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతోందని విమర్శలు..
- గోదావరి, కృష్ణా జలాలను వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ..
- కేసీఆర్ హయాంలోనే సాగునీరు, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించిందని వ్యాఖ్యి



హైదరాబాద్, నవంబర్ 11:
తెలంగాణలో ప్రస్తుత కరువు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు పట్టిసీమ వద్ద నీటిని ఎత్తిపోస్తుంటే, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకుని ఉంటే తెలంగాణలోని పంట పొలాలు సస్యశ్యామలంగా మారేవని అన్నారు. ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు వెక్కిళ్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని మండిపడ్డారు. బుధవారం నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన రైతు గర్జన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో విఫల మైందని విమర్శించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ, గోదావరి, కృష్ణా నదుల నుంచి వచ్చే నీటిని వినియోగించుకోకుండా వృథాగా కిందకు వదిలేస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్వహణ, సాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై విమర్శలు

తెలంగాణలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురా వడం లో వారు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. దేశ వ్యా ప్తంగా ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు వ్యతిరేకంగా ఆందో ళనలు జరుగుతున్న సమయంలో బీజేపీ ర్యాలీలు నిర్వహి ంచడంపై ఆయన ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్, బీజేపీ రెండూఒకేవిధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.
కేసీఆర్ పాలనలోనే రైతులకు మేలు
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను సాగునీటి రంగంలో అభివృద్ధి చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. మిషన్ కాకతీయతో చెరువులకు పునరుజ్జీవం లభించిందని, మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమ స్యకు పరిష్కారం చూపామని పేర్కొన్నారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని వేధించిన విద్యుత్ సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించిందని కేటీఆర్ అన్నారు.

హెచ్ఎంటీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

హైదరాబాద్, నవంబర్ 11:
హెచ్ఎంటీ సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, గ్రాట్యుటీ బకాయిలను కేంద్ర ప్రభు త్వం వెంటనే విడుదల చేయాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, హెచ్ఎంటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కూన శ్రీశైలం గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని హెచ్ఎంటీ కార్యాలయం ఎదుట రిటైర్డ్ ఉద్యోగులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగులు తమ జీవితంలో విలువైన 35 నుంచి 40 సంవత్సరాలు సంస్థ అభి వృద్ధికి కేటాయించారని, పదవీ విరమణ అనం తరం వారికి రావాల్సిన బకాయిల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ సమస్యను ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్లమెంట్‌లో ప్రస్తావించి ఉద్యోగుల బకాయిల విడుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హెచ్ఎంటీకి చెం దిన విలువైన భూములు అన్యాక్రాంతం కాకుండా, కబ్జాలకు గురికాకుండా సంస్థ యాజమాన్యం తగిన చర్యలు తీసుకుని ఆస్తులను పరిరక్షించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ రిటైర్డ్ ఉద్యో గుల జేఏసీ సభ్యులు జీవీ నారాయణరెడ్డి, రాము లు, మధుకృష్ణ, రవీందర్, యాదగిరి, కుమార స్వా మి,మహేందర్,మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో నకిలీ బర్త్ సర్టిఫికెట్ల దందా



- టెలిగ్రామ్ ద్వారా అన్ని రాష్ట్రాల సర్టిఫికెట్ల తయారీ.. ముగ్గురు నిందితుల అరెస్ట్
- 70 నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు, కంప్యూటర్ స్వాధీనం

హైదరాబాద్, నవంబర్ 11:
హైదరాబాద్ నగరంలో నకిలీ జనన ధ్రువీకరణ పత్రాల (బర్త్ సర్టిఫికెట్లు) తయారీ దందా గుట్టు రట్టయింది. టెలిగ్రామ్‌ను కేంద్రంగా చేసుకుని వివిధ రాష్ట్రాలకు చెందిన నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలను తయారు చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 70 నకిలీ సర్టిఫికెట్లు, కంప్యూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలో నకిలీ సర్టి ఫికెట్ల తయారీ, విక్రయాల దందా కొనసాగు తోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో జీడిమెట్లకు చెందిన సలీం, రహమత్ నగర్‌కు చెందిన మహమ్మద్ యాహియా, బాల నగర్‌కు చెందిన వెంకటేశ్‌లు ఈ అక్రమ కార్యక లాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఈ ముఠా టెలిగ్రామ్ ద్వారా ఆన్‌లైన్‌లో సంప్రదింపులు జరుపుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాలకు సం బంధించిన జనన ధ్రువీకరణ పత్రాలను నిమిషాల వ్యవధిలోనే నకిలీగా తయారు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మహ మ్మద్ యాహియా ప్రధాన నిందితుడిగా వ్యవహరి స్తుండగా, సలీం, వెంకటేశ్‌లు అతనికి సహకరి స్తున్నట్లు పోలీసులు గుర్తించారు.నిందితుల నుంచి 70 నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు కంప్యూటర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, ముగ్గురిని అరెస్టు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఆర్సిపురం సైబర్ క్రైమ్ పోలీసులకు అప్పగించారు. ఈ అక్రమ దందా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నా రా? నకిలీ సర్టిఫికెట్లను ఎవరెవరికి అందించారు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి కమిటీ ఆమోదం

కొత్తగూడెం: మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రా జెక్టు కారణంగా ప్రభావితమవుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా స్థాయి పున రావాసం,పునరుద్ధరణ (ఆర్అండ్ ఆర్) కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మణుగూరు గ్రామానికి చెందిన 71 కుటుంబాల్లో గుర్తించిన 149 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5.50 లక్షల చొప్పున మొత్తం రూ.8,19,50,000 (రూ.8 కోట్ల 19 లక్షల 50 వేల) ఆర్థిక సహాయం మంజూరు చేయ డానికి కమిటీ ఆమోదం తెలిపింది.జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహి ంచిన జిల్లా స్థాయి ఆర్ అండ్ ఆర్ కమిటీ సమావే శంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు, అర్హులైన కుటుంబాల గుర్తిం పు, పరిహారం, ఆర్థిక సహాయం మంజూరు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చిం చారు. అధికారులు సమర్పించిన లబ్ధిదారుల వివరాలను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం 71 కుటుంబాలకు చెందిన 149 మంది అర్హులైన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు నిర్ణయం తీసు కుంది. ఈ నిర్ణయంతో ప్రాజెక్టు ప్రభావిత కుటుం బాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా ఆర్థిక ప్రయో జనం చేకూరనుంది. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లా డుతూ, ప్రాజెక్టు కారణంగా ప్రభావితమవుతున్న కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరావాసం, పునరుద్ధరణ ప్యాకేజీ ప్రయోజనాలు అందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధి దారుల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీ లించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. భూసేకరణ, పరిహారం, పునరావాసం వంటి అంశా ల్లో ఎలాంటి వివాదాలకు తావులే కుం డా సంబం ధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలు నిబం ధనల ప్రకారం సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు వల్ల ప్రభావితమవుతున్న కుటుంబాలకు న్యాయం జరగడం అత్యంత ముఖ్యమని అన్నారు.

ఐటీ కారిడార్‌లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్



- అనుగుణంగా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలి
- టీజీ-ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్

హైదరాబాద్, నవంబర్ 11:
నగరంలోని ఐటీ కారిడార్‌లో రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని టీజీ-ఎస్పీడీసీఎల్ సీఎండీజితేష్ వి.పాటిల్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన చిత్రపురి సొసైటీని సందర్శించి, ఐటీ కారిడార్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రతిపాదనను పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం పని చేస్తున్న లాంకోహిల్స్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, అక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఇందులో భాగంగా అదనంగా 12.5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల పురోగతిని పరిశీలించారు. సైబర్‌సిటీ సర్కిల్ పరిధి లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టిన పనులపై సీఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ కారిడార్‌లో భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి, అందుకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందేలా అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో చీఫ్ ఇంజినీర్ ఆర్.ఆర్.గోపయ్య, సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్, మాస్టర్ ప్లాన్ ఎస్ఈ ఆర్.ఆర్., గచ్చిబౌలి డీఈ, కొండాపూర్ డీఈ, లైన్స్ డీఈ, మాస్టర్ ప్లాన్ డీఈ, గచ్చిబౌలి ఏడీఈతో పాటు గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి



AB స్విచ్‌ల ఏర్పాటు, ఓవర్‌లోడింగ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: సీఎండీ జితేష్ వి. పాటిల్

హైదరాబాద్, నవంబర్ 11:
విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి వినియో గదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని TGSPDCL సీఎండీ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశిం చారు.బుధవారం హైదరాబాద్‌లోని సైబర్‌సిటీ సర్కిల్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఆపరేషన్ సర్కిళ్ల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించడంతో పాటు పంపిణీ వ్యవస్థలో సాంకేతిక సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సం బంధిత ఫీడర్‌తో, వినియోగదారుల సర్వీసులను ణు= నిర్మాణంతో అనుసంధానిస్తూ మ్యాపింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలకు గల కారణాలను విశ్లేషించి డిసెంబర్ నెలాఖరులోగా నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. 2027 జనవరి 1 నుంచి నిర్లక్ష్యం కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలోని గృహ విద్యుత్ సరఫరా ణు= పద్ద ాదీ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనులను డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. ణు=ల రవాణాకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన పరిహారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు.300 ఆంపియ ర్లకు పైగా లోడ్ ఉన్న 33 కేవీ ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచాలని, ఓవర్‌లోడ్ ఫీడర్ల విభజన, బ్యాక్ ఫీడింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిర్వహణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నవంబర్ 20న పనుల పురోగతిపై మరోసారి సమీక్ష నిర్వహిస్తానని సీఎండీ వెల్లడించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

యువతలో పెరుగుతున్న సోషలిస్టు చైతన్యం

- పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయంపై ప్రజల్లో ఆకాంక్ష
- నిరసనలను ప్రజా ఉద్యమాలుగా మార్చాలి
- సమస్యలపై ప్రజలను సమీకరించండి
- సిపిఎం పాలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



హైదరాబాద్, నవంబర్ 11:
ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ రాజకీయ, ఆర్థిక విధానాలపై ప్రజల్లో ఆకాంక్ష పెరుగుతోందని, ముఖ్యంగా యువతలో సోషలిస్టు ఆలోచనల పట్ల ఆసక్తి విస్తరిస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థులు ఉద్యమాల్లోకి వస్తున్నారని, మహిళల్లో శ్రామిక చైతన్యం పెరుగుతోందని తెలిపారు. ఈ పరిణామాలను కేవలం నిరసనలకే పరిమితం చేయకుండా సమాజంలో సమూల మార్పులకు దోహదపడే ప్రజా ఉద్యమాలుగా నిర్మించాలని కోరారు. ఆర్థిక అసమానతలు, కుల వివక్ష, లింగ అసమానతలు, నిరుద్యోగం, విద్యా, వైద్య సమస్యలపై ప్రజలను సమీకరించాలని సూచించారు.ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో మంగళవారం సాయంత్రం 109వ అక్టోబర్ విప్లవ దినోత్సవం సందర్భంగా 'వర్తమాన ప్రపంచం– సోషలిజం ఆవశ్యకత' అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత సోషలిజానికి భవిష్యత్తు లేదని, పెట్టుబడిదారీ వ్యవస్థే శాశ్వతమనే ప్రచారం విస్తృతంగా జరిగిం దని గుర్తుచేశారు. అమెరికా, ఐరోపా దేశాల్లోనూ యువత సోషలిజం వైపు ఆసక్తి చూపుతోందని, పెట్టుబడిదారీ విధానంలోని అసమానతలు, నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభాలు ప్రత్యామ్నాయ వ్యవస్థపై ఆలోచించేలా చేస్తున్నాయని వివరించారు. ఆహారం, ఉచిత విద్య, ఆరోగ్యం, ఇల్లు, ఉపాధి, న్యాయమైన వేతనం, పెన్షన్ వంటి వాటిని ప్రభుత్వాలు ప్రజలకు దయతో అందించే పథకాలుగా కాకుండా రాజ్యాంగబద్ధమైన హక్కులుగా కల్పించాలని ప్రతిపాదించారు. వారసత్వ ఆస్తుల బదిలీపై 33 శాతం పన్ను విధించాలని ప్రతిపాదించారు. అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో వారసత్వ పన్ను విధానాలు అమల్లో ఉన్నాయని ప్రస్తావించారు. అంటరానితనం నిర్మూలనతోపాటు కుల వ్యవస్థ నిర్మూలనను కూడా రాజ్యాంగ లక్ష్యంగా చేర్చాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కుల, లింగ వివక్షలు కొనసాగుతున్నంత కాలం సమానత్వ సాధన సాధ్యం కాదని స్పష్టం చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై విద్యార్థులు, యువత చేసిన ఆందోళనలు, రైతుల ఉద్యమం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి రావడం ప్రజా పోరాటాల ప్రభావాన్ని తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలుపోటములే ఉద్యమాలకు కొలమానం కాదని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే వామపక్ష ఉద్యమాల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పునాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్ మాట్లాడారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్ రంగారావు, డాక్టర్ బి హరిబాబు, పలువురు నగర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)
అపవాదును తొలగిం చుకోవాల్సిన బాధ్యత పట్ట భద్రులపై ఉందని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రూ.200 కోట్లు ఖర్చు పెట్టయినా తమ అభ్య ర్థులను గెలిపిం చుకుంటామని చెబుతు న్నారని విమర్శించారు. విద్యావంతులు కూడా డబ్బుకు ఓటు వేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతి మరింత పెరుగుతుందని వ్యాఖ్యానిం చారు. రాష్ట్రంలో సుమారు 80 లక్షల మంది డిగ్రీ విద్యార్హత కలిగినవారు ఉన్నారని, వారంతా ఓట ర్లుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఫీజు రీయిం బర్స్‌మెంట్, నదీ జలాల కోసం పోరాటంశాసన మండలిలో గ్రాడ్యుయేట్ల ద్వారా ఎన్నికయ్యే సభ్యులు కేవలం ముగ్గురేనని గుర్తుచేస్తూ, ప్రజల తరఫున గొంతెత్తే ప్రతినిధు లను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, నదీ జలాల సాధన, ప్రభుత్వ హామీల అమలుపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ తరఫున



మహిళలకు 33 నుంచి 50 శాతం వరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు.

కృష్ణా, గోదావరి జలాలపై తప్పుడు ప్రచారం ఉత్తమ్

(మొదటిపేజీ తరువాయి)
జనవరి చివరి నాటికి సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పథకం ద్వారా జనంపాడు, పాలకీడు, కోమటికుంట, ఓతులపాలెం సహా 15 గ్రామాలకు సాగునీరు అందనుంది. స్థానికంగా ఆరు చెరువులను కూడా నింపనున్నట్లు తెలిపారు.

తక్కువ నీటితో సాగయ్యే పంటలు ఎంచుకోవాలి

వచ్చే యాసంగిలో ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం



ఉందని మంత్రి హెచ్చరించారు. రైతులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు.

నవజాత శిశు సంరక్షణకు ఎఫ్‌బీఎన్‌సీ పోర్టల్

70 ఆరోగ్య కేంద్రాల నుంచి 210 మంది సిబ్బందికి శిక్షణ

మంగళగిరి, నవంబర్ 12:
నవజాత శిశువులకు అందించే వైద్య సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ ఎఫ్‌బీఎన్‌సీ పోర్టల్ విని యోగాన్ని బలోపేతం చేస్తోంది.జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో చినకాకాని హాయిలాండ్ హోటల్‌లో రెండు రోజుల శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని 70 ఆరోగ్య కేంద్రాలకు చెందిన 210 మంది వైద్యులు, స్టాఫ్ నర్సులు, సమాచార నమోదు సిబ్బం ది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, నవజాత శిశు సంరక్షణ సేవల పర్యవేక్షణలో ఎఫ్‌బీఎన్‌సీ పోర్టల్ కీలకమని తెలిపారు. జాయింట్ డైరెక్టర్ (శిశు ఆరోగ్యం) డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్య వివరాల విశ్లేషణ ద్వారా వైద్య సేవల నాణ్యతను పెంచవచ్చున్నారు.యునిసెఫ్ కన్సల్టెంట్ డాక్టర్ విక్రమ్ రెడ్డి పోర్టల్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. పోర్టల్‌లో లాగిన్, వినియోగదారుల నమోదు, శిశువుల ఆసుపత్రి ప్రవేశం, డిశ్చార్జి వివరాలు, వైద్య సేవల నమోదు, సమాచార ధ్రువీకరణ, నివేదికల తయారీ, డ్యాష్‌బోర్డు వినియోగంపై శిక్షణ ఇచ్చారు.ఎస్ఎన్‌సీయూ, ఎన్‌బీఎస్‌యూ విభాగాల పనితీరును నిరం తరం పర్యవేక్షించేందుకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. సేవల్లో లోపాలను గుర్తించి మెరుగుదల చర్యలు చేపట్టడంతో పాటు నవజాత శిశు మరణాలు, అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని పేర్కొన్నారు.

విద్యాశాఖలో సామర్థ్యాల పెంపునకు సింగపూర్ సహకారం

ఉపాధ్యాయులు, అధికారులకు ప్రత్యేక శిక్షణ..ఆరు నెలలకోసారి కార్యక్రమాల అమలుపై సమీక్ష

అమరావతి, నవంబర్ 11:
సింగపూర్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర విద్యాశాఖలో అమలు చేస్తున్న సామర్థ్యాభివృద్ధి కార్యక్ర మాలను ఇతర రంగాలకు విస్తరించాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులు, అధికారులకు నాయకత్వం, డిజిటల్ గవర్నెన్స్, నైపుణ్యా భివృద్ధిలో శిక్షణ అందించాలని సూచించారు.అమరావతిలోని ఏపీసీఆర్డీఏ కార్యాలయంలో సింగపూర్–– ఆంధ్రప్రదేశ్ జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టాండింగ్ కమిటీ మూడో సమావేశం బుధవారం జరి గింది. మంత్రి లోకేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గత సమావేశాల నిర్ణయాల అమలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు.ఉపాధ్యాయులకు శిక్షణ..సింగపూర్‌లో శిక్షణ పొందిన 37 మంది ఉపాధ్యాయులు తాము నేర్చుకున్న బోధనా పద్ధతులను రాష్ట్రంలోని ఇతర టీచర్లకు నేర్పించాలని మంత్రి సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులను వేసవి సెలవుల్లో సింగపూర్‌కు పంపించి శిక్షణ ఇప్పిం చాలని అధికారులను ఆదేశించారు.స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా ఈ శిక్షణ ప్రయోజనాలను ఇతర ఉపాధ్యాయులకు అందించాలని తెలిపారు.మంత్రులు, కార్యదర్శులకు కలిపి శిక్షణ..సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులకు కలిపి శిక్షణ ఇవ్వడం వల్ల విధాన నిర్ణయాలు, అమలులో సమన్వయం పెరుగుతుందని లోకేష్ అభిప్రాయపడ్డారు. అధికారులకు నాయకత్వ లక్షణాలు, డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ విస్తరించాలని కోరారు.డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి..రియల్ టైమ్ గవర్నెన్స్, డిజిటల్ వేదికలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, డేటా ఆధారిత నిర్ణయాల అమలులో సింగపూర్ అనుభవాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలు తస్కరిస్తున్న సైబర్ నేరగాళ్లు

- భారీ డిస్కౌంట్లు, బ్యాంకు రివార్డుల పేరుతో ప్రజలకు వల
- 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే ఫిర్యాదు చేయాలి: TGCSB సూచన



హైదరాబాద్, నవంబర్ 11:
ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలు, బ్యాంకు రివార్డులు, క్రెడిట్––డెబిట్ కార్డు అప్‌గ్రేడ్ పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (ం+జూదీ) ప్రజలను హెచ్చరించింది. నవంబర్ 2026 సైబర్ అవగాహన ప్రచారంలో భాగంగా రెండు రకాల మోసాలపై ప్రత్యేక పబ్లిక్ అడ్వైజరీలను విడుదల చేసింది.గత 20 నుంచి 30 రోజులుగా ఈ తరహా మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు పెరిగినట్లు TGCSB వెల్లడించింది. పండుగ డిస్కౌంట్లు, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లు, హానికరమైన మొబైల్ అప్లికేషన్లను ఆసరాగా చేసుకుని నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది.

భారీ డిస్కౌంట్ల పేరుతో ఆన్‌లైన్ మోసాలు

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఆకర్షణీయమైన ప్రకటనలు పెడుతూ ప్రజలను మోసం చేస్తు న్నారని అధికారులు తెలిపారు. బ్రాండెడ్ ఎలక్ట్రానిక్స్, దుస్తులు, హాలిడే ప్యాకేజీలు, బ్యూటీ ఉత్పత్తులు, గృహ సేవలు, ఆన్‌లైన్ కోర్సులను భారీ తగ్గింపు ధరలకు అందిస్తామని నమ్మిస్తున్నారు. 'మెగా సేల్––ఫ్లాట్ 70 శాతం డిస్కౌంట్' వంటి ప్రకటనలతో ఆకర్షించి ఖూ×, డిజిటల్ వాలెట్లు, బ్యాంకు బదిలీల ద్వారా ముందస్తు చెల్లింపులు చేయించుకుంటున్నారు. డబ్బులు అందిన తర్వాత నకిలీ ఆర్డర్ ధ్రువీకరణలు పంపి, డెలివరీ ఆలస్యమవుతోందంటూ కాలయాపన చేస్తున్నారు. చివరకు ఫోన్ నంబర్లు బ్లాక్ చేసి, వెబ్‌సైట్లను మూసివేస్తున్నారు.తెలియని విక్రేతల వద్ద కొనుగోళ్లు చేయవద్దని, అసాధారణమైన డిస్కౌంట్లను నమ్మవద్దని ం+జూదీ సూచించింది.

కార్డు వివరాల చోరీపై ప్రత్యేక హెచ్చరిక

బ్యాంకు రివార్డులు, క్యాష్‌బ్యాక్, క్రెడిట్ కార్డు పరిమితి పెంపు పేరుతో ఫిషింగ్ లింకులు, హానికరమైన ఖూఖా ఫైళ్లను పంపిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ లింకుల ద్వారా కార్డు నంబర్, CVV, PIN, ఖూఖా వంటి వివరాలను సేకరించి అక్రమ లావాదేవీలు జరుపుతున్నారని వెల్లడించారు.వాట్సాప్, ఖూమీ ద్వారా వచ్చిన ఖూఖా ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయవద్దని, బ్యాంకు ఆఫర్లను అధికారిక యాప్ లేదా కస్టమర్ కేర్ ద్వారానే ధ్రువీకరించుకోవాలని సూచించారు.

మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు

అనధికార లావాదేవీలు గుర్తించిన వెంటనే కార్డును బ్లాక్ చేసి బ్యాంకుకు సమాచారం ఇవ్వాలని ం+జూదీ కోరింది. సైబర్ ఆర్థిక మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, షషష.షఎఎవతీ–ఎతీఅఎవ.స్వశీజ.అఅలో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించింది. "మీ డబ్బు.. మీ క్లిక్.. మీ ఎంపిక" అనే నినాదంతో ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు డైరెక్టర్ శిఖా గోయెల్ తెలిపారు.



ఏపీలో రెండో జపాన్ పారిశ్రామిక క్లస్టర్‌కు ఆసక్తి

- మారుబెని, సుమిటోమో, మిత్సుయి సంస్థల ఆసక్తి
- సీఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి కెయిచీ ఓనో భేటీ

విశాఖపట్నం, నవంబర్ 11:
ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని భారత్‌లో జపాన్ రాయబారి కెయిచీ ఓనో తెలి పారు. రాష్ట్రంలో రెండో జపాన్ పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు మారుబెని, సుమిటోమో, మిత్సుయి సంస్థలు ఆసక్తిగా ఉన్నా యని వెల్ల డించారు. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుతో సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా పారిశ్రామిక పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదు పాయాలు, కీలక ఖనిజాల సరఫరా, గ్రీన్ ఎనర్జీ తదితర అంశాలపై చర్చించారు.ఇప్పటికే శ్రీసిటీలో పలు జపాన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని రాయబారి తెలిపారు. అక్కడి పారిశ్రామిక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



పెట్టుబడులకు అనుకూల వాతావరణం రాష్ట్రం లో పరిశ్రమల స్థాపన, విస్తరణకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని చంద్రబాబు తెలి పారు. పరిశ్రమలకు రాయితీల్లో పారదర్శకత కోసం ఎస్క్రో అకౌంట్ విధానాన్ని అమలు చేస్తు న్నట్లు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా వేగంగా అనుమతులు అందిస్తున్నామని వివరించారు.జపాన్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు సహకరించాలని కోరారు. దీనికి జపాన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

ప్రముఖ కంపెనీలకు ఆహ్వానం

సుజుకి, హోండా, కోమాట్సు, కవాసాకి, యమ హా వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టా లని చంద్రబాబు ఆహ్వానించారు. మచిలీపట్నం లో గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేస్తున్న షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌లో మిత్సుబిషి, కవాసాకి హెవీ ఇండస్ట్రీస్, ఇమాబారి సంస్థలు భాగస్వాములు కావాలని సూచించారు.

కీలక ఖనిజాలు, గ్రీన్ ఎనర్జీపై చర్చ

జపాన్‌కు రేర్ ఎర్త్ ఖనిజాల సరఫరా కొనసాగింపుపై ప్రతినిధులు చర్చించారు. ఏఎం/ఎన్ఎస్ ఇండియా ఉక్కు ప్లాంట్ తొలి దశకు అవసరమైన నీరు, మౌలిక సదుపా యా లు కల్పించాలని కోరారు. అమార్ఫస్ మెటల్‌ను భారత్‌లో తొలిసారిగా తయారు చేయాలని ప్రొటీరియల్ ఇండియా లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.విశాఖపట్నంలో భారత్––జపాన్ సహకారంతో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభించినట్లు వెల్లడించారు. మరోవైపు, ఐదేళ్లపాటు ఏటా సుమారు 70 వేల టన్నుల గ్రీన్ అమ్మోనియా కొనుగోలుకు జపాన్‌కు చెం దిన జెరా సంస్థ, ఏఎం గ్రీన్‌తో ప్రాథమిక ఒప్ప ందం చేసుకున్నట్లు సమావేశంలో తెలిపారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని నగరాభివృద్ధికి కృషి చేయాలి

- అనంతపురం నూతన మేయర్ రమేష్ గౌడ్‌కు వైఎస్ జగన్ అభినందనలు
- ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి
- అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని సూచన

తాడేపల్లి, నవంబర్ 11: అనంతపురం నగర నూతన మేయర్‌గా ఎన్నికైన సి. రమేష్ గౌడ్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నగరాభివృద్ధికి కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాల యంలో రమేష్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మేయర్‌ను జగన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంత పురం నగర ప్రజలు తనపై, వైఎస్సార్ సీపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచిం చారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలు సుకుంటూ వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. నగరాభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

ప్రజాసేవకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అధికార కూటమి శ్రేణుల నుంచి ఎన్ని ఇబ్బం దులు, ప్రలోభాలు, బెదిరింపులు ఎదురైనా వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచిన అనంతపురం ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జగన్ పేర్కొ న్నారు.ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని రమేష్ గౌడ్‌కు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని ఆశీర్వదించారు.

జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన మేయర్

ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా అవకాశం కల్పించిన జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన పార్టీ సీనియర్ నాయకులు, కార్య కర్తలు, పార్టీ శ్రేణులు, అనంతపురం నగర ప్రజ లకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తనకు లభించిన అవకాశాన్ని బాధ్యతగా భావించి ప్రజా సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రా మిరెడ్డి, సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, నరేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధికి రూ.740 కోట్ల నిధులు..



-ప్రతి తండాకు రహదారి సౌకర్యం కల్పిస్తాం
-పేదల సంక్షేమం..
గిరిజనుల అభివృద్ధే ధ్యేయం
-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :

అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో రూ.7.07 కోట్లతో, కోనరావుపేట మండలం భూక్య రెడ్డితండాలోని హనుమాన్ తండాలో రూ.కోటితో చేపట్టనున్న రోడ్లు, అభివృద్ధి పనులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ల తో కలసి శంకుస్థాపన చేశారు. రుద్రంగి ప్రధాన రహదారి నుంచి కుక్కలగండి తండాకు రూ.4.57 కోట్లతో రోడ్డు నిర్మాణానికి, మరో రూ.2.50 కోట్లతో బీటీ రోడ్డు, హైలెవల్ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా సుమారు రూ.740 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు సుమారు రూ.100 కోట్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొలివిడతలో రూ.40 కోట్లతో వివిధ గ్రామాలు, తండాల్లో రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు .

గిరిజన తండాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత పాఠశాల నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 3,500 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, త్వరలో మరో 2 వేల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.

అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు . మహిళా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ గురుకులాలు, వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఆయన సూచనల మేరకు గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డీఎస్పీ శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, తహసీల్దార్లు పుష్పలత, వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అండగా ఉండాలి

వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.
మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచన.
బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం.

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసి రైతుల మన్ననలు పొందాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ మేడిపల్లి దేవానందం, వైస్ చైర్మన్, డైరెక్టర్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు పుష్పగుచ్ఛం అందజేసి ప్రభుత్వ విప్‌కు స్వాగతం పలికారు.

అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇప్పటికే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధిగా ఉంటూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులకు మార్కెట్‌లో మెరుగైన సేవలు అందిస్తూ వారి విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, గ్రామస్తులకు మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిపల్లి దేవానందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

-నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

స్వాతంత్ర సమర యోధుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.

ఇక్కడ జిల్లా రెవెన్యూ శాఖ అధికారి, ఇంచార్జి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జయశ్రీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే

ప్రణాళిక ప్రకారం అభ్యసించాలి..



-చదువే విద్యార్థి ప్రగతికి ఆధారం..
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 20 పాఠశాలల్లో హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద (సీఎస్ఆర్) ఇటీవల స్మార్ట్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయగా , సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ ఎం పీ హెచ్ ఎస్ లో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బుధవారం హాజరై ప్రారంభించారు. జిల్లాలోని 20 పాఠశాలల్లో ఆయా పాఠశాలల్లో ఒక గదికి రంగులు వేసి..నాలుగు ఫ్యాన్లు, లైట్లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, 10 డెస్క్ లు, యూపీఎస్ లు కూడా ఏర్పాటు చేయించారు.

జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ ఎంపీ హెచ్ఎస్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని తారాక రామ నగర్ ఎంపీపీఎస్, తంగళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ , తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఆర్ఏసన్ కాలనీ ఎంపీపీఎస్, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, గంభీరావుపేట మండలం లింగన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల, గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట ఎంపీపీఎస్, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ ఎంపీపీఎస్, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఎంపీపీఎస్, చందుర్తి మండలం మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల, చందుర్తి మండలం సనుగుల ఎంపీపీఎస్, వేములవాడ మండలం రుద్రవరం జడ్పీ ఉన్నత పాఠశాల, వేములవాడ పట్టణంలోని ఎంపీపీఎస్, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ఎంపీపీఎస్, కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎంపీపీఎస్, రుద్రంగి ఎంపీపీఎస్ లో ఆయా సౌకర్యాలు కల్పించారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో సౌకర్యాలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్పిటల్ లలో సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. పలు బ్యాంకుల ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద వసతులు కల్పిస్తున్నారు.

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద 22 లక్షల రూపాయలతో విద్యార్థుల సౌకర్యార్థం 145 బెడ్స్, పరుపులు ఏర్పాటు చేయించారు. హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ ఆధ్వర్యంలో కోటి రూపాయలతో స్మార్ట్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయించారు. త్వరలో జిల్లాలోని పలు ఆసుపత్రులు, అంగన్వాడీల్లో సీ ఎస్ ఆర్ కింద వసతుల కల్పన పనులు మొదలు కానున్నాయి.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వ్యక్తి వికాసం, అభివృద్ధికి చదువు ఒక ఆయుధంగా ఉపయోగ పడుతుందని వివరించారు. ఎందరో ఆదర్శ వ్యక్తులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఏపీజే అబ్దుల్ కలాం వారి విద్యాభ్యాస కాలంలో ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారని, దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించారని కొనియాడారు. అలాగే ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణమూర్తి భార్య సుధా మూర్తి విద్యాభ్యాసం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆదర్శమూర్తుల ఉన్నతమైన విలువలు, దేశానికి, సమాజానికి అందించిన సేవలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రణాళిక ప్రకారం చదవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తాము పుట్టిన ప్రాంతం, మాట్లాడే భాష, ఆర్థిక పరిస్థితి, కుటుంబ నేపథ్యం ఏవీ కూడా ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డు రావని, ప్రతిభ చూపేందుకు అడ్డంకులు కావని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి అన్ని పార్శ్వాంశాలపై పట్టు సాధించి మంచిగా చదివి తాము అనుకున్న ఉన్నత ఉద్యోగాలు, స్వయం ఉపాధి, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థితో మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ సాగర్, తహసీల్దార్ మహేశ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజీవ్ కుమార్, హెచ్ డీ ఎఫ్ సీ బాధ్యులు శ్రావణ్ కుమార్, నాగేశ్వరరావు, కమలాకర్, మండల విద్యాధికారి దూస రఘుపతి, కాంప్లెక్స్ హెచ్ ఎం మోతిలాల్, ఏపీపీసీ చైర్ పర్సన్ తిప్పవరం సుధ, హెచ్ఎం చక్రవర్తుల రమాదేవి, వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి, దొంతినేని కళ్యాణి తదితరులు ఉన్నారు.



భూముల రీసర్వే పై

రైతులు అవగాహన పెంచుకోవాలి..

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

బలగం టీవీ,గంభీరావుపేట:

భూముల రీసర్వే పై రైతులు కనీస అవగాహన పెంచుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణ సమయంలో అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అన్నారు. గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ బుధవారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియ చేపడుతున్న బృందం భూముల వివరాలను ఖచ్చితత్వంతో సేకరించాలని, రైతులకు భూముల రీ సర్వేపై అవగాహన కల్పించాలని అన్నారు. పారదర్శకంగా, రైతుల సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. రైతులు భూముల రీ సర్వే పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎల్ నినో నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలు, అధికారుల సూచనలు రైతులు ఖచ్చితంగా పాటించాలని, వరికి బదులుగా ఇతర ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఆయిల్ పామ్, ఇతర కూరగాయల పంటలను సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతుల అనుభవాలను తెలుసుకొని పంటలు సాగు చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ సిద్ధోగానికి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఆహ్వానం

అమ్మవారికి రూ.60 వేల విరాళం అందజేసిన లోకుర్తి బాలమల్లు

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరగనున్న ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గౌడ సంఘం నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులకు, ప్రముఖులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతూ ఆహ్వాన పత్రికలను అందజేస్తున్నారు.

బుధవారం సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎల్లారెడ్డిపేట సెస్ డైరెక్టర్ వర్ష కృష్ణ హరిలను గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎల్లమ్మ సిద్ధోగానికి హాజరుకావాలని ఆహ్వానించారు. వారికి ఆహ్వాన పత్రికలను అందజేసి వేడుకల ప్రాముఖ్యతను వివరించారు.

అదేవిధంగా అమ్మవారి పట్ల భక్తి, విశ్వాసంతో లోకుర్తి బాలమల్లు రూ.60,000 (అరవై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఆలయ కార్యక్రమాలు, అమ్మవారి సిద్ధోగం వేడుకల నిర్వహణకు తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందించడం పట్ల గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పందిర్ల లింగం గౌడ్, పరుశురామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలకు భక్తులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

పెద్దపల్లిలో తప్పిన పెద్ద ప్రమాదం

కూనారం గేట్ సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు ఇంజన్!
రైళ్ల రాకపోకలకు తాత్కాలిక అంతరాయం; వేగంగా సాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులు
సాంకేతిక లోపమా లేక ట్రాక్ సమస్యా అనే కోణంలో రైల్వే అధికారుల దర్యాప్తు

బలగం టీవీ, పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి (ROB) సమీపంలో బుధవారం (నవంబర్ 11) ఒక గూడ్స్ రైలు ఇంజన్ ప్రమాదవశాత్తు పట్టాలు తప్పింది. ఈ ఘటనతో స్థానికులు మరియు రైల్వే ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ నిర్వహణ/పనులు జరుగుతున్న సమయంలో యంత్రాలను తరలిస్తున్న గూడ్స్ రైలు ఇంజన్ అదుపుతప్పి డెడ్ ఎండ్ దాటి ముందుకు వెళ్లినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో రైలు ఇంజన్ ట్రాక్ తప్పి పక్కనే ఉన్న మట్టిలోకి కూరుకుపోయింది.

అప్రమత్తమైన అధికారులు – తప్పిన ప్రాణనష్టం:

సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే రైల్వే అధికారులకు సమాచారం అందించారు. రైల్వే అధికారులు మరియు సాంకేతిక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే కేవలం ఇంజన్ భాగం మాత్రమే మట్టిలో కూరుకుపోవడంతోనూ, బోగీలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతోనూ పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

దర్యాప్తునకు ఆదేశం:

ఈ ఘటన ప్రమాదవశాత్తు సాంకేతిక లోపం వల్ల జరిగిందా లేదా ట్రాక్ సమస్య కారణమా అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదం కారణంగా ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది. క్రేన్ల సహాయంతో మట్టిలో కూరుకుపోయిన ఇంజన్‌ను వెలికితీసి, ట్రాక్ పునరుద్ధరణ పనులను రైల్వే సిబ్బంది వేగవంతం చేశారు.



లండన్‌లో ఆధ్యాత్మిక శోభ

- బ్రిటన్ పార్లమెంట్ కాంప్లెక్స్‌లో మారుమోగిన 'హనుమాన్ చాలీసా' పారాయణం!
- హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో వైభవంగా అధికార లేబర్ పార్టీ ఇండియన్ కమ్యూనిటీ 'లేబర్ ఏషియన్స్ సొసైటీ' దీపావళి వేడుకలు
- తబలా, హార్మోనియం వాయిద్యాలతో లార్డ్ ఉదయ్ నాగరాజు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం
- రెండు ప్రపంచ యుద్ధాల్లో పోరాడిన భారతీయ సైనికుల త్యాగాలకు ప్రత్యేక నివాళి

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

అంతర్జాతీయ రాజధాని లండన్‌లోని బ్రిటన్ పార్లమెంట్ కాంప్లెక్స్ (హౌస్ ఆఫ్ లార్డ్స్) భారతీయ ఆధ్యాత్మిక శోభతో మైమరపించింది. అధికార లేబర్ పార్టీకి చెందిన భారతీయ సమూహం 'లేబర్ ఏషియన్స్ సొసైటీ' (Labour Asians Society) ఆధ్వర్యంలో సోమవారం (నవంబర్ 9) నిర్వహించిన దీపావళి వేడుకల్లో 'హనుమాన్ చాలీసా' పారాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బ్రిటీష్-ఇండియన్ లార్డ్ ఉదయ్ నాగరాజు ఆతిథ్యం వహించిన ఈ కార్యక్రమంలో లేబర్ పార్టీ ఎంపీలు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తబలా, హార్మోనియం ప్రత్యక్ష వాయిద్యాల నడుమ సాగిన చాలీసా పారాయణం పార్లమెంట్ హాలులో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది.

చారిత్రక ఘట్టం – మనీష్ తివారీ:


గత నెలలో బ్రిటన్ ప్రధాని నివాసమైన '10 డౌనింగ్ స్ట్రీట్' లో జరిగిన దీపావళి వేడుకల్లోనూ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా, ఇప్పుడు పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌లోనూ అదే శోభ పునరావృతమైంది.

ఈ సందర్భంగా లేబర్ ఏషియన్స్ సొసైటీ కో-చైర్, 'హియర్ అండ్ నౌ 365' సంస్థ వ్యవస్థాపకుడు మనీష్ తివారీ మాట్లాడుతూ.. "చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి. హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు జరుపుకునే ఈ పండుగను నేడు బ్రిటన్ సమాజం యావత్తూ ఆదరిస్తోంది. బ్రిటిష్ పార్లమెంట్ భవనంలో హనుమాన్ చాలీసా పారాయణం జరగడం ప్రవాస భారతీయ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకునే చారిత్రక ఘట్టం" అని కొనియాడారు.

భారత అమరవీరులకు నివాళి:

బ్రిటన్‌లో 'రిమెంబరెన్స్ వీక్' (యుద్ధ అమరవీరుల స్మారక వారం) నడుస్తున్న నేపథ్యంలో.. మొదటి, రెండో ప్రపంచ యుద్ధాల్లో బ్రిటిష్ బలగాల తరఫున పోరాడి ప్రాణాలర్పించిన లక్షలాది మంది భారతీయ సైనికుల త్యాగాలను ఈ సందర్భంగా ప్రతినిధులు స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.

యుకే పార్లమెంట్ కాంప్లెక్స్‌తో పాటు లండన్ కార్పొరేట్ వర్గాల్లోనూ ఈ దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.



అట్లాంటిక్ తీవ్ర తుఫాను 'చార్లెస్' అలజడి

- పోర్చుగల్‌లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు బంద్!
- గంటకు 140 కి.మీ వేగంతో వీచనున్న ఈదురుగాలులు; ఇళ్లకే పరిమితం కావాలని ప్రజలకు హెచ్చరికలు
- దేశ చరిత్రలోనే తొలిసారిగా 8,000 పాఠశాలల్లో ఒకేసారి తరగతులు రద్దు
- లిస్బన్‌లో స్తంభించిన రవాణా వ్యవస్థ; సాంకేతిక సదస్సుతో సహా వాణిజ్య కార్యకలాపాలు వాయిదా

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

అట్లాంటిక్ మహాసముద్రంలో ఏర్పడిన తీవ్ర తుఫాను 'చార్లెస్' (Storm Charles) పోర్చుగల్ భూభాగాన్ని ముంచెత్తుతోంది. తుఫాను తాకిడి తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో అప్రమత్తమైన పోర్చుగల్ ప్రభుత్వం బుధవారం (నవంబర్ 11) దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలను, అత్యవసర కాని ప్రభుత్వ సేవా కార్యాలయాలను పూర్తిగా మూసివేసింది.

తీరం వెంబడి గంటకు 140 కిలోమీటర్ల (85 mph) భారీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, సముద్రం అలజడిగా మారి రాకాసి అలలు ఎగిసిపడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

చరిత్రలోనే తొలిసారిగా బంద్:

పోర్చుగల్ దేశ చరిత్రలోనే వాతావరణ అత్యవసర పరిస్థితి కారణంగా దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 8,000 పాఠశాలలకు ఒకేసారి సెలవు ప్రకటించడం ఇదే తొలిసారి. ప్రజలందరూ ఇళ్లకే పరిమితం కావాలని ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసింది.

రాజధాని లిస్బన్‌లో డ్రైనేజీ వ్యవస్థలు నిండిపోయి రహదారులు జలమయమయ్యాయి. బస్సులు, ప్రజా రవాణా వ్యవస్థలు ఖాళీగా దర్శనమిచ్చాయి. లిస్బన్‌లో దాదాపు 70,000 మంది ప్రతినిధులతో ప్రారంభమవ్వాల్సిన ఒక అంతర్జాతీయ సాంకేతిక సదస్సును (Tech Conference) సైతం నిర్వాహకులు వాయిదా వేశారు. సూపర్ మార్కెట్లు, వ్యాపార సముదాయాలు తలుపులు మూసివేశాయి.

మదేరా దీవిపై చార్లెస్ వినాశనం:

మంగళవారం రోజే పోర్చుగీస్ దీవి 'మదేరా' (Madeira) ను చార్లెస్ తుఫాను గంటకు 130 కి.మీ వేగంతో తాకి బీభత్సం సృష్టించింది.

గత జనవరిలో 'క్రిస్టిన్' తుఫాను వచ్చిన సమయంలో ముందస్తు చర్యలు తీసుకోలేదని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న సెంటర్-రైట్ ప్రభుత్వం, ఈసారి 'చార్లెస్' తుఫాను ఎదుర్కొనేందుకు ముందస్తుగా కఠిన చర్యలు చేపట్టింది. తీవ్ర గాలుల ధాటికి చెట్లు కూలిపోవడం, విద్యుత్ సరఫరాకు విఘాతం కలగడం వంటి ఘటనలు నమోదవుతుండటంతో సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు.

ఇటలీలో బాంబు కలకలం

- 300 పాఠశాలలకు బాంబు బెదిరింపు ఈ-మెయిళ్లు
- ఖాళీ చేయించిన పోలీసులు!
- ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకే ఈ చర్యలన్న ఇటలీ ప్రధాని జార్జియా మలోని; అత్యవసర సమావేశం ఏర్పాటు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

ఇటలీ దేశవ్యాప్తంగా బుధవారం (నవంబర్ 11) ఒకేసారి తీవ్ర కలకలం రేగింది. దేశంలోని దాదాపు 300 పాఠశాలలకు బాంబు బెదిరింపు ఈ-మెయిళ్లు రావడంతో విద్యాశాఖ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. విద్యార్థుల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని అటెండెంట్లతో పాటు వేలాది మంది విద్యార్థులను తక్షణమే భవనాల నుంచి బయటకు ఖాళీ చేయించారు.

గత కొన్ని వారాలుగా యూరప్‌లోని పలు విమానయాన సంస్థలు, ప్రసార మాధ్యమాలను లక్ష్యంగా చేసుకుని వచ్చిన నకిలీ (Hoax) బాంబు బెదిరింపుల పరంపరలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

ప్రధాని జార్జియా మలోనికి కూడా బెదిరింపులు:

ఈ ఘటనపై ఇటలీ ప్రధాని జార్జియా మలోని (Giorgia Meloni) స్పందిస్తూ.. పాఠశాలలకు ఎలాంటి ప్రత్యక్ష ప్రమాదం లేదని, కేవలం ప్రజల్లో ఆందోళన, భయాన్ని రేకెత్తించడానికే ఈ మెయిళ్లు పంపారని తెలిపారు. ఈ వ్యవహారంపై ఆమె ఉన్నత స్థాయి కేబినెట్ మంత్రుల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇటాలియన్ మీడియా వర్గాల (LaPresse) కథనం ప్రకారం.. సదరు అనామక ఈ-మెయిల్‌లో ప్రధాని జార్జియా మలోనిపై కూడా బెదిరింపు వాక్యాలు ఉన్నట్లు తెలిసింది. "రష్యన్ హ్యాకర్ల నుంచి ఈ మెయిల్ వచ్చిందని, పాఠశాలలో ప్రతి ఒక్కరినీ చంపేస్తామని బెదిరించారని" రోమ్‌లోని మామియాని హైస్కూల్ విద్యార్థిని అనితా బార్టోచి తెలిపింది.

గత శనివారమే ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటోనియో తాజానీ వ్యక్తిగత డేటా 'డార్క్ వెబ్'లో లీక్ అయినట్లు అధికారులు గుర్తించారు. ఆ ఘటన వెనుక కూడా ప్రో-రష్యన్ హ్యాకర్ల ప్రమేయం ఉందంటూ ప్రధాని మలోని ఆరోపించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులను రక్షిత ప్రాంతాలకు తరలించిన పోలీసులు, బాంబు నిరోధక బృందాలతో పాఠశాలల ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ-మెయిళ్ల మూలాలను కనుగొనేందుకు సైబర్ క్రైమ్ విభాగం దర్యాప్తు తీవ్రతరం చేసింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు భారీ ఊరట

- రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ అభిశంసన తీర్మానం వీగింపు!
- ప్రతినిధుల సభలో 211–204 ఓట్ల తేడాతో హెగ్‌సెత్ అభిశంసన తీర్మానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్
- మధ్యంతర ఎన్నికల పరాభవం తర్వాత ఐక్యతను ప్రదర్శించిన అధికార రిపబ్లికన్ పార్టీ
- డెమొక్రాట్ల ప్రయత్నం ఒక 'ఘోర వైఫల్యం' అంటూ 'ట్రూత్ సోషల్' వేదికగా విరుచుకుపడ్డ డొనాల్డ్ ట్రంప్

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:



అమెరికా రక్షణ మంత్రి (Defense Secretary) పీట్ హెగ్‌సెత్‌ను పదవి నుంచి తొలగించేందుకు ప్రవేశపెట్టిన అభిశంసన (Impeachment) తీర్మానం వీగిపోవడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగానికి భారీ ఊరట లభించింది. సొంత పార్టీ ఎంపీ థామస్ మాస్సీ తీసుకొచ్చిన ఈ తీర్మానాన్ని ప్రతినిధుల సభ (House of Representatives) 211–204 ఓట్ల తేడాతో తిరస్కరించింది.

ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల (Midterms) పరాభవం తర్వాత రిపబ్లికన్ పార్టీ ఈ విషయంలో చాలా సమర్థవంతంగా ఐక్యతను ప్రదర్శించింది. వైట్‌హౌస్ సీనియర్ అధికారులు, రిపబ్లికన్ నాయకులు తెరవెనుక తీవ్రస్థాయిలో వ్యూహాత్మక లాబీయింగ్ చేసి ఈ తీర్మానంపై నేరుగా చర్చ లేదా ఓటింగ్ జరగకుండా అడ్డుకోగలిగారు.

'వార్ పవర్స్ యాక్ట్' ఉల్లంఘించారంటూ 8 అంశాలతో తీర్మానం:

రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాస్సీ హెగ్‌సెత్‌పై ఎనిమిది ప్రధాన అంశాలతో కూడిన అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ముందస్తు అనుమతి లేకుండా ఇరాన్, యెమెన్‌లలో దాడులు నిర్వహించి 'వార్ పవర్స్ యాక్ట్'ను ఉల్లంఘించారని, వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో బంధనానికి చేపట్టిన దాడి కూడా చట్టవిరుద్ధమని ఆరోపించారు.

కాంగ్రెస్ అనుమతి లేకపోతే 60 రోజుల్లో మిలిటరీ దాడులు ఆపాల్సి ఉన్నా, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ప్రారంభమై 256 రోజులు దాటినా చట్టాన్ని ధిక్కరించారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న 'లేమ్-డక్' సమావేశాల్లో రిపబ్లికన్లకు ఉన్న స్వల్ప మెజారిటీ వల్లే ఈ తీర్మానం వీగిపోయిందని, వచ్చే ఏడాది జనవరిలో డెమొక్రాట్లు హకీమ్ జెఫ్రీస్ నాయకత్వంలో బాధ్యతలు స్వీకరించాక మళ్లీ అభిశంసన చేపట్టే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

'ఘోరంగా విఫలమైన డెమొక్రాట్లు – పీట్ గొప్ప దేశభక్తుడు': ట్రంప్

తీర్మానం వీగిపోయిన అనంతరం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' లో ఘాటుగా స్పందించారు. "రక్షణ మంత్రి హెగ్‌సెత్‌ను ఇంపీచ్ చేసేందుకు డెమోక్రాట్లు చేసిన ప్రయత్నం ఘోరంగా విఫలమైంది. ఒక పెద్ద లూజర్ అయిన థామస్ మాస్సీ తప్ప, మిగిలిన రిపబ్లికన్ ప్రజాప్రతినిధులందరూ పీట్‌కు అనుకూలంగా ఓటు వేశారు. వెనిజులా, ఇరాన్‌లలో సాధించిన సైనిక విజయాలు, మిలిటరీ రిక్రూట్‌మెంట్‌లో రికార్డు స్థాయి నమోదు పీట్ హెగ్‌సెత్ సమర్థతకు నిదర్శనం. ఆయన ఒక గొప్ప అమెరికన్ దేశభక్తుడు" అని ట్రంప్ కొనియాడారు.

కాగా, తనపై వచ్చిన ఆరోపణలను హెగ్‌సెత్ తీవ్రంగా ఖండించారు. సైన్యాధ్యక్షుడైన అధ్యక్షుడి ఆదేశాల మేరకే చట్టపరిధిలోనే చర్యలు చేపట్టామని, వైరి పక్షాల రాజకీయాలకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

రెండో రోజూ సాగిన రష్యా-ఉక్రెయిన్ త్రైపాక్షిక చర్చలు

- ఖైదీల మార్పిడిపై పురోగతి!
- యుఏఈ రాజధాని వేదికగా ముగిసిన రష్యా-ఉక్రెయిన్-అమెరికా రెండో రోజు సంప్రదింపులు
- దాదాపు 1,500 మంది ఖైదీల పరస్పర మార్పిడి, భద్రతా హామీలపై దృష్టి సారించిన ఇరు దేశాలు
- చర్చలు సాగుతుండగానే ఇరువైపులా శత్రుదేశాల సరిహద్దుల్లో భారీ డ్రోన్ల విరుచుకుపాటు

బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:



గత ఐదేళ్లుగా యూరప్‌ను కుదిపేస్తున్న ఉక్రెయిన్ యుద్ధానికి శాశ్వత పరిష్కారం కనుగొనే లక్ష్యంతో అబుదాబిలో ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్-అమెరికా త్రైపాక్షిక శాంతి చర్చలు రెండో రోజైన బుధవారం (నవంబర్ 11) కూడా ముగిశాయి. దాదాపు తొమ్మిది నెలల విరామం తర్వాత ముఖాముఖిగా జరుగుతున్న ఈ సమావేశాల ద్వారా దౌత్యపరమైన పురోగతి సాధించేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

ఉక్రెయిన్ విదేశీ నిఘా విభాగం అధిపతి రుస్తమ్ ఉమేరోవ్ నేతృత్వంలోని బృందం బుధవారం ఉదయం అమెరికా, రష్యాల ప్రతినిధులతో రెండు గంటల పాటు త్రైపాక్షిక చర్చల్లో పాల్గొంది. అనంతరం ఉక్రెయిన్ బృందం బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, నాటో మరియు ఈయూ (EU) కూటమికి చెందిన ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమైంది.

ఖైదీల మార్పిడి మరియు భద్రతా హామీలపై కీలక చర్చ:

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ చర్చల్లో మానవీయ కోణంలో దాదాపు 1,500 మంది ఖైదీల పరస్పర మార్పిడి, రష్యాకు తరలించబడిన ఉక్రెయిన్ పిల్లల పునరావాసం మరియు భవిష్యత్ భద్రతా హామీల (Security Guarantees) పై సుదీర్ఘంగా చర్చించారు.

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈ చర్చలను "ఎంతో నిర్మాణాత్మకం" అని పేర్కొన్నప్పటికీ, యుద్ధానికి పూర్తి ముగింపు పలకడానికి మరింత సమయం పడుతుందని స్పష్టం చేశారు. ఆంక్షల సడలింపు మరియు యూరప్ సమిష్టి భద్రతను కేంద్రంగా చేసుకుని నిపుణులు కసరత్తు చేస్తున్నారు.

దాడి ప్రతిదాడి: 627 డ్రోన్లను కూల్చివేసిన రష్యా

ఒకవైపు అబుదాబిలో శాంతి కపోతాలు ఎగురవేసేందుకు యత్నాలు సాగుతుండగానే, మరోవైపు యుద్ధ రంగంలో హోరాహోరీ పోరు కొనసాగుతోంది. ఉక్రెయిన్ దళాలు ప్రయోగించిన 627 డ్రోన్లను తమ వైమానిక దళాలు రాత్రికి రాత్రే కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఈ దాడిలో రష్యాలోని లెనిన్‌గ్రాడ్ ప్రాంతంలో ఉన్న ఉస్ట్-లుగా చమురు ఎగుమతి పోర్టులో భారీ అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. అదే సమయంలో రష్యా దళాలు జపోరిజియా, ఖార్కివ్ ప్రాంతాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడటంతో ఏడుగురు పౌరులు తీవ్రంగా గాయపడ్డారు.

అబుదాబి చర్చల ఫలితాలు, భవిష్యత్ శాంతి దిశగా వేసే అడుగులను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

నేపాల్ వ్యాప్తంగా వైభవంగా 'భాయ్ టీకా' వేడుకలు

- సోదరుల దీర్ఘాయుష్షు కోసం సోదరీమణుల ప్రత్యేక పూజలు!
- ఐదు రోజుల దీపావళి (యమ పంచక్) ఉత్సవాల్లో ముగింపు ఘట్టంగా 'భాయ్ టీకా' పండుగ
- సామాజిక ఐక్యతకు పండుగలు ప్రతీకలంటూ శుభాకాంక్షలు తెలిపిన నేపాల్ ప్రధాని బలేంద్ర షా

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:





నేపాల్ దేశవ్యాప్తంగా బుధవారం (నవంబర్ 11) 'భాయ్ టీకా' (Bhai Tika) పండుగను హిందువులు అత్యంత వేడుకగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకున్నారు. ఐదు రోజుల పాటు వైభవంగా సాగే దీపావళి (యమ పంచక్) ఉత్సవాల ముగింపు రోజున ఈ భాయ్ టీకా వేడుకను నిర్వహించడం ఆనవాయితీ.

అక్కాచెల్లెళ్లు తమ సోదరుల నుదుట సిందూరం, బియ్యం, పెరుగూ కలిపిన తిలకం (టీకా) దిద్ది, మెడలో పూలమాలలు వేసి వారి సుఖసంతోషాలు, ఆరోగ్యం మరియు దీర్ఘాయుష్షు కోసం పూజలు చేశారు. అనంతరం సోదరులకు మిఠాయిలు, పండ్లు అందించగా.. సోదరులు తమ సోదరీమణులకు కానుకలు, నగదును బహుమతిగా అందించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

కాకులు, కుక్కలు, గోవుల పూజతో ప్రారంభమయ్యే ఉత్సవం:

నేపాల్‌లో 'యమ పంచక్'గా పిలిచే ఈ ఐదు రోజుల పండుగ తొలిరోజు కాకులకు, రెండో రోజు కుక్కలకు, మూడో రోజు లక్ష్మీదేవి మరియు గోవులకు పూజలతో ప్రారంభమవుతుంది. చివరి రోజైన భాయ్ టీకాతో సోదర-సోదరీమణుల అనుబంధాన్ని చాటుతూ ఈ ఉత్సవాలు మంగళకరంగా ముగుస్తాయి.

సామాజిక ఐక్యతకు పండుగలు కీలకం – ప్రధాని బలేంద్ర షా:

ఈ సందర్భంగా నేపాల్ ప్రధాని బలేంద్ర షా (Balendra Shah) పౌరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన విభేదాలను పక్కనబెట్టి, సామాజిక ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

పౌరాణికంగా యమధర్మరాజు తన సోదరి యమున ఆహ్వానం మేరకు కార్తీక మాసంలో ఆమె నివాసానికి వెళ్లగా, యమున సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి నుదుట తిలకం దిద్దిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ రోజున సోదరీమణుల చేతుల మీదుగా టీకా ధరించి పూజలు అందుకునే సోదరులకు యమధర్మరాజు దీర్ఘాయుష్షు, సకల ఐశ్వర్యాలు ప్రసాదిస్తారనేది నేపాలీల బలమైన నమ్మకం.

శ్రీలంకలో అనురాధపుర పవిత్ర క్షేత్ర అభివృద్ధి ప్లాన్‌పై

ముగ్గురు బౌద్ధ సన్యాసుల ఆమరణ నిరాహార దీక్ష!

- ఫిబ్రవరి 27న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- బోధనల పరిరక్షణతో పాటు సన్యాసి గలగొడ అత్తె జ్ఞానసార విడుదలకు పట్టు
- పుణ్యక్షేత్ర విస్తరణకు భారత్ గతంలోనే గ్రాంట్ ప్రకటించిన వేళ తీవ్ర నిరసనలు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

శ్రీలంకలోని పురాతన బౌద్ధ పుణ్యక్షేత్రమైన అనురాధపుర (Anuradhapura) వద్ద తీవ్ర రాజకీయ, సాంస్కృతిక ఉద్రిక్తత నెలకొంది. అక్కడ ప్రభుత్వం చేపడుతున్న 'అనురాధపుర పవిత్ర ప్రాంత అభివృద్ధి ప్రణాళిక' (Sacred Area Development Plan) ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం (నవంబర్ 11) ముగ్గురు బౌద్ధ సన్యాసులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు.

జాతీయ భౌతిక ప్రణాళిక శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను నిరసిస్తూ యునెస్కో (UNESCO) ప్రపంచ వారసత్వ ప్రదేశమైన అనురాధపురలో ఈ ఆందోళన చేపట్టారు.

ఆహారం, నీరు కూడా తీసుకోబోం – వెం బలాంగొడ కస్సప:

దీక్షలో కూర్చున్న సన్యాసులలో ఒకరైన వెం బలాంగొడ కస్సప విలేకరులతో మాట్లాడుతూ.. మంగళవారం మధ్యాహ్నం నుంచి తాము ఎలాంటి ఘనాహారం తీసుకోలేదని, తమ వద్దకు మంచినీరు లేదా ద్రవాహారం కూడా తీసుకురావద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు.

ఈ గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయడంతో పాటు, కోర్టుధిక్కరణ కేసులో ఆరేళ్ల జైలు శిక్ష అనుభవిస్తూ మళ్లీ జైలుపాలైన వివాదాస్పద బౌద్ధ సన్యాసి గలగొడ అత్తె జ్ఞానసారను విడుదల చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వ ప్లాన్ ఏమిటి?:

శ్రీలంక అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నేతృత్వంలో సాగుతున్న ఈ మాస్టర్ ప్లాన్ ప్రకారం.. అనురాధపుర పవిత్ర క్షేత్ర పరిధిని 28 చదరపు కిలోమీటర్ల నుంచి 38 చదరపు కిలోమీటర్లకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. భక్తులు, విదేశీ పర్యాటకుల సౌకర్యార్థం పారిశుధ్యం, రవాణా, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచడమే దీని ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది.

కాగా, ఈ అనురాధపుర పుణ్యక్షేత్ర ప్రాంగణ అభివృద్ధి కోసం భారత్ కూడా ఆర్థిక సహాయం అందించనున్నట్లు గతంలో ప్రకటించింది. అయితే ఈ ప్లాన్ వల్ల క్షేత్ర పవిత్రత, చారిత్రక ప్రాధాన్యత దెబ్బతింటాయని సన్యాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐపీఎల్ మినీ వేలానికి ముందు ట్రేడింగ్ హంగామా

- హార్దిక్, పంత్ సహా జట్లు మారిన ప్రముఖ ఆటగాళ్ల జాబితా ఇదిగో!
- డిసెంబర్ 16న గోవా వేదికగా ఐపీఎల్ మినీ వేలం; నవంబర్ 16 తర్వాత రీటెన్షన్ల ప్రకటన
- పంజాబ్ కింగ్స్‌లోకి హార్దిక్ పాండ్యా (₹18 కోట్లు); ముంబై ఇండియన్స్‌కు అర్ష్‌దీప్ సింగ్ (₹18 కోట్లు)
- ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి తిరిగి వచ్చిన రిషభ్ పంత్ (₹15 కోట్లు); లక్నో సూపర్ జెయింట్స్‌కు కుల్దీప్ యాదవ్ (₹13.25 కోట్లు)

బలగం టీవీ, క్రీడా విభాగం:

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) తదుపరి సీజన్ మినీ వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనున్న నేపథ్యంలో ట్రేడింగ్ విండో ఊపందుకుంది. జట్లు తమ వద్ద ఉన్న ఆటగాళ్లను పరస్పరం మార్చుకునే ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. నవంబర్ 16 తర్వాత ఫ్రాంచైజీలు తాము నిలబెట్టుకునే (Retention) ఆటగాళ్ల జాబితాను విడుదల చేయనున్నాయి.

ఇప్పటివరకు ఐపీఎల్ ట్రేడింగ్ విండోలో జరిగిన ప్రధాన ఆటగాళ్ల మార్పిడి (Trades) వివరాలు:

1. సంచలన హై-ప్రొఫైల్ ట్రేడ్లు:

హార్దిక్ పాండ్యా అర్ష్‌దీప్ సింగ్: ఈ సీజన్‌లోనే అత్యంత భారీ ట్రేడ్ డీల్ ఇది. ముంబై ఇండియన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను ₹18 కోట్లకు పంజాబ్ కింగ్స్ (PBKS) సొంతం చేసుకుంది. ముంబైలో ఆయన గత ధర ₹16.35 కోట్లు కాగా, పంజాబ్‌లో ₹1.65 కోట్లు పెరిగింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ నుంచి వేగవంతమైన పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అదే ₹18 కోట్ల ధరకు ముంబై ఇండియన్స్ (MI) లోకి చేరాడు.

రిషభ్ పంత్ కుల్దీప్ యాదవ్: వేలంలో ₹27 కోట్లతో రికార్డు ధర పలికిన రిషభ్ పంత్, లక్నో సూపర్ జెయింట్స్ (LSG) లో రెండు సీజన్ల వైఫల్యం తర్వాత ₹12 కోట్ల తగ్గుదలతో ₹15 కోట్లకు తన పాత సొంత గూడు ఢిల్లీ క్యాపిటల్స్ (DC) కి తిరిగొచ్చాడు. ప్రతిఫలంగా ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ₹13.25 కోట్ల ధరకు ఎల్ఎస్‌జీ దక్కించుకుంది.



2. ఇతర కీలక మార్పిడులు:

టి నటరాజన్ జీషన్ అన్సారీ: సన్ రైజర్స్ హైదరాబాద్ (SRH) గతంలో ఢిల్లీ కొనుగోలు చేసిన పేసర్ టి నటరాజన్‌ను ₹5 కోట్లకు (ఢిల్లీలో గత ధర ₹10.75 కోట్లు) లాభదాయకమైన డీల్‌తో సొంతం చేసుకుంది. కుల్దీప్ వెళ్లడంతో లెగ్ స్పిన్నర్ అవసరమైన ఢిల్లీ క్యాపిటల్స్, హైదరాబాద్ నుంచి జీషన్ అన్సారీని ₹40 లక్షలకు ట్రేడ్ చేసుకుంది.

3. డబుల్ స్విచ్ ట్రేడ్ (CSK SRH):

చెన్నై సూపర్ కింగ్స్ (CSK), సన్ రైజర్స్ హైదరాబాద్ (SRH) మధ్య నాలుగురు ఆటగాళ్లతో కూడిన భారీ డబుల్ ట్రేడ్ ఒప్పందం జరిగింది.

లియామ్ లివింగ్‌స్టోన్ (SRH టు CSK): హైదరాబాద్‌లో ₹13 కోట్లు పొందిన లివింగ్‌స్టోన్, తుది జట్టులో చోటు దక్కక పోవడంతో ₹6 కోట్లకు (₹7 కోట్లు తగ్గింపు) చెన్నై గూటికి చేరాడు.

జాక్ ఎడ్వర్డ్స్ (SRH టు CSK): ఆస్ట్రేలియన్ ఆల్‌రౌండర్ ఎడ్వర్డ్స్ ₹3 కోట్లకు చెన్నైకి వెళ్లాడు.

ఖలీల్ అహ్మద్ (CSK టు SRH): లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్ ₹4.8 కోట్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి చేరాడు.



నాథన్ ఎల్లిస్ (CSK టు SRH): ఆసీస్ పేసర్ ఎల్లిస్ ₹2 కోట్లకు హైదరాబాద్ జట్టులో చేరాడు. కేప్టెన్ ప్యాట్ కమిన్స్ గైర్హాజరయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.





సచిన్ టెండూల్కర్ అరుదైన కానుక

- ఎంసీఏ మ్యూజియంకు 26 చారిత్రక బ్యాట్లు, జ్ఞాపకాల బహుకరణ!
- ఎంసీఏ శరద్ పవార్ క్రికెట్ మ్యూజియంకు సచిన్ టెండూల్కర్ ప్రత్యేక బహుమతి.
- తన 100 అంతర్జాతీయ సెంచరీల ప్రయాణంలో వాడిన 26 ప్రత్యేక బ్యాట్లను ఎంసీఏ మ్యూజియంకు బహుకరించనున్న గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్
- నవంబర్ 16న సచిన్ రిటైర్మెంట్ 13వ వార్షికోత్సవం సందర్భంగా 'బాటోగ్రఫీ' (Batography) పేరుతో ప్రత్యేక ప్రదర్శన ప్రారంభం
- బ్యాట్లతో పాటు హెల్మెట్లు, జెర్సీలు, కెరీర్ మైలురాళ్లనాటి వ్యక్తిగత జ్ఞాపకాలను వీక్షించేందుకు అభిమానులకు అరుదైన అవకాశం

బలగం టీవీ, క్రీడా విభాగం:

క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (Sachin Tendulkar) తన అద్భుతమైన క్రికెట్ ప్రయాణానికి సంబంధించిన అరుదైన జ్ఞాపకాలను అభిమానులతో పంచుకునేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ (MCA) కు గొప్ప కానుకను అందించనున్నారు. ముంబైలోని ఎంసీఏ శరద్ పవార్ క్రికెట్ మ్యూజియంలో (Sharad Pawar Cricket Museum) ప్రదర్శన కోసం తన 26 చారిత్రక బ్యాట్లతో పాటు కెరీర్‌లోని అరుదైన జ్ఞాపకాలను (Memorabilia) బహుకరిస్తున్నట్లు మంగళవారం (నవంబర్ 11) అధికారికంగా ప్రకటించారు.

తన 100 అంతర్జాతీయ సెంచరీల రికార్డు ప్రయాణంలో వివిధ దశల్లో ఉపయోగించిన బ్యాట్లు, హెల్మెట్లు, జెర్సీలు మరియు చారిత్రాత్మక మ్యాచ్‌లకు సంబంధించిన వ్యక్తిగత నోట్స్ ఈ సేకరణలో ఉన్నాయి.

'బాటోగ్రఫీ' – సచిన్ రిటైర్మెంట్ రోజున ఆవిష్కరణ:

ఈ ప్రత్యేక ప్రదర్శనకు 'బాటోగ్రఫీ' (Batography) అని నామకరణం చేశారు. సచిన్ టెండూల్కర్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన 13 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 16న ఈ గ్యాలరీని ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించనున్నారు. 2013 నవంబర్ 16న హోమ్ గ్రౌండ్ వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన 200వ టెస్ట్ మ్యాచ్ తర్వాత సచిన్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే.

అభిమానులకు భావోద్వేగ అనుభూతి – ఎంసీఏ అధ్యక్షుడు అజింక్య నాయక్:

ఎంసీఏ అధ్యక్షుడు అజింక్య నాయక్ (Ajinkya Naik) మాట్లాడుతూ.. "బాటోగ్రఫీ ద్వారా ఎంసీఏ మ్యూజియంకు ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. సచిన్ సాధించిన చారిత్రాత్మక మైలురాళ్లను, ఆయన ఏ బ్యాట్లతో అయితే సృష్టించారో అవే పరికరాల ద్వారా నేరుగా వీక్షించే అవకాశం క్రికెట్ ప్రేమికులకు లభిస్తుంది. తమ విలువైన జ్ఞాపకాలను ఎంసీఏతో పంచుకున్నందుకు సచిన్‌కు ధన్యవాదాలు" అని తెలిపారు.

క్రికెట్ చరిత్రలో సచిన్ అందించిన అసమాన సేవలను రాబోయే తరాలకు గుర్తుచేసేలా ఎంసీఏ ఈ ఏర్పాటు చేసింది.

మాల్దీవులపై విజయం సాధించి సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లిన

- గ్రూప్ 'బి' మ్యాచ్‌లో మాల్దీవులపై 1-0 గోల్ తేడాతో ఘన విజయం సాధించిన నౌషాద్ మూసా బృందం
- 38వ నిమిషంలో పెనాల్టీ ద్వారా నిర్ణాత్మక గోల్ సాధించిన యువ ఫార్వర్డ్ సుహైల్ అహ్మద్ భట్
- డ్రా సరిపోయినా.. విజయంతో గ్రూప్ టాపర్‌గా టోర్నమెంట్ సెమీస్‌లో అడుగుపెట్టిన అండర్-23 భారత్

బలగం టీవీ, క్రీడా విభాగం:

సాఫ్ ఛాంపియన్‌షిప్ (SAFF Championships) టోర్నమెంట్‌లో భారత యువ జట్టు అదరగొట్టింది. ధాకా వేదికగా బుధవారం (నవంబర్ 11) జరిగిన గ్రూప్ 'బి' కీలక మ్యాచ్‌లో భారత్ 1-0 గోల్ తేడాతో మాల్దీవులను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ అధికారికంగా టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించింది.

మ్యాచ్ ప్రారంభం నుంచి ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు తరఫున మ్యాచ్‌లోని ఏకైక గోల్‌ను సుహైల్ అహ్మద్ భట్ (Suhail Ahmad Bhat) నమోదు చేశాడు.

సుహైల్ అహ్మద్ పెనాల్టీ గోల్ ప్రతాపం:

మ్యాచ్ తొలి అర్ధభాగంలో భారత్ దూకుడుగా ఆడింది. ఆట 38వ నిమిషంలో బాక్సులో అబ్దుల్ రబీ (Abdul Rabeeh) ఫౌల్‌కు గురికావడంతో భారత్‌కు పెనాల్టీ లభించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న సుహైల్ అహ్మద్ అద్భుతమైన షాట్‌తో గోల్ సాధించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు.



ఈ మ్యాచ్‌లో డ్రా సాధించినా లేదా గెలిచినా సెమీస్ చేరే అవకాశం ఉన్నప్పటికీ, నౌషాద్ మూసా (Naushad Moosa) శిక్షణలోని భారత కుర్రాళ్లు ఏమాత్రం తడబడకుండా అద్భుతమైన డిఫెన్స్, అటాకింగ్‌తో మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

సెమీస్‌లోనూ జోరు కొనసాగిస్తామన్న ధీమా:

సీనియర్ జట్టు న్యూజిలాండ్‌తో ఫ్రెండ్లీ మ్యాచ్‌లకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ టోర్నీకి పూర్తిగా అండర్-23 యువ జట్టును బరిలోకి దించారు. గ్రూప్ 'బి'లో పాకిస్తాన్ కూడా ఇప్పటికే మూడు పాయింట్లతో సెమీస్‌కు అర్హత సాధించగా, భారత్ గ్రూప్ టాపర్‌గా నాకౌట్ దశలోకి ప్రవేశించింది. తదుపరి జరగనున్న సెమీఫైనల్ పోరులోనూ సత్తా చాటాలని భారత యువ జట్టు పట్టుదలతో ఉంది.



షూటింగ్‌లో భారత్ ఘనత

- 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోటా సాధించిన నీరజ్ కుమార్; వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం!
- ISSF ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3-పొజిషన్స్‌లో కాంస్య పతకం గెలిచిన నీరజ్ కుమార్
- ఈ టోర్నీలో భారత్‌కు దక్కిన రెండో ఒలింపిక్ కోటా; జట్టు విభాగంలోనూ భారత్‌కు కాంస్యం
- ఫైనల్లో 346.5 పాయింట్లతో మెరిసిన భారత నావీ షూటర్ నీరజ్

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత షూటింగ్ రంగానికి మరో అద్భుతమైన విజయం దక్కింది. ఖతార్ వేదికగా జరుగుతున్న ప్రసిద్ధ ISSF ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత షూటర్ నీరజ్ కుమార్ (Niraj Kumar) అద్భుత ప్రదర్శనతో మెరిసాడు. బుధవారం (నవంబర్ 11) జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3-పొజిషన్స్ (50m Rifle 3-Positions) విభాగంలో కాంస్య పతకం (Bronze) సాధించడంతో పాటు 2028 లాస్ ఏంజిల్స్ (LA) ఒలింపిక్స్‌కు అర్హత (Quota Place) సాధించాడు.

కొద్ది రోజుల క్రితం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో జైపాల్ మాల్వియా రజతం సాధించగా, ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు లభించిన రెండో ఒలింపిక్ కోటా ఇది కావడం విశేషం.

ఫైనల్‌లో తీవ్ర పోరాటం – 346.5 పాయింట్లు:

26 ఏళ్ల భారత నావీ షూటర్ నీరజ్ కుమార్ ఫైనల్‌లో పట్టుదలతో రాణించి 346.5 పాయింట్లు నమోదు చేశాడు. ఒక దశలో రజత పతకం వైపు దూసుకెళ్లినప్పటికీ, 34వ షాట్‌లో 9.4 పాయింట్లు మాత్రమే పడటంతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. స్లోవేకియాకు చెందిన పాట్రిక్ జానీ (Patrik Jany) రజతం గెలవగా, న్యూట్రల్ అథ్లెట్ దిమ్త్రీ పిమెనోవ్ (Dmitrii Pimenov) 362.8 పాయింట్ల ప్రపంచ జూనియర్ రికార్డుతో స్వర్ణం దక్కించుకున్నాడు.

ఈ ఫైనల్లో పోటీపడ్డ మరో భారత షూటర్ ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ (Aishwary Pratap Singh Tomar) 323.7 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచాడు.

టీమ్ విభాగంలోనూ కాంస్యం:

వ్యక్తిగత పతకంతో పాటు పురుషుల టీమ్ విభాగంలోనూ భారత్ కాంస్య పతకాన్ని ముద్దాడింది. నీరజ్ కుమార్, ఐశ్వర్య ప్రతాప్ సింగ్ మరియు అఖిల్ షెయోరాన్‌ల కూడలి మొత్తం 1,751 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది. కేవలం ఒక్క పాయింట్ తేడాతో రజతాన్ని చేజార్చుకోగా, నార్వే (1,752) రజతం, చెక్ రిపబ్లిక్ (1,754) స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాయి.

ఇటీవల ఐచి-నాగోయా ఆసియా క్రీడల్లో రజతం సాధించిన భారత జట్టులో భాగమైన నీరజ్ కుమార్, ఇప్పుడు ఒలింపిక్స్ బెర్త్ ఖరారు చేసుకోవడంపై క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

కుమమోటో మాస్టర్స్ జపాన్ సూపర్ 500

- వరుస సెట్లలో నెగ్గి రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లిన లక్ష్య సేన్!
- చైనీస్ తైపీ షట్లర్ చి యు జెన్‌ను 21-19, 21-18 తేడాతో ఓడించిన 8వ సీడ్ భారత స్టార్ లక్ష్య సేన్
- ఇటీవల జర్మనీలో హైలో ఓపెన్ టైటిల్ నెగ్గిన ఉత్సాహంతో మొదటి రౌండ్‌లో చెలరేగిన లక్ష్య సేన్
- మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో ఓటమి పాలైన ధ్రువ్-మనీషా, హరిహరన్-తనీషా జోడీలు

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ లక్ష్య సేన్ (Lakshya Sen) జపాన్ వేదికగా జరుగుతున్న ప్రసిద్ధ 'కుమమోటో మాస్టర్స్ జపాన్ సూపర్ 500' టోర్నమెంట్‌లో శుభారంభం చేశారు. బుధవారం (నవంబర్ 11) జరిగిన పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్ పోరులో 8వ సీడ్ లక్ష్య సేన్ 21-19, 21-18 వరుస సెట్ల తేడాతో చైనీస్ తైపీకి చెందిన చి యు జెన్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు.

ఇటీవల జర్మనీలో జరిగిన హైలో ఓపెన్ టైటిల్ సాధించి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్న లక్ష్య సేన్, 53 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ మ్యాచ్‌లో అద్భుతమైన నెట్ గేమ్‌తో ప్రత్యర్థిపై పైచేయి సాధించారు.



నెట్ గేమ్, క్రాస్ కోర్ట్ స్మాష్‌లతో ఆధిపత్యం:

ప్రపంచ 13వ ర్యాంకర్ లక్ష్య సేన్ మొదటి గేమ్‌లో ప్రారంభంలో 4-7తో వెనుకబడినప్పటికీ, విరామం తర్వాత పుంజుకున్నారు. క్రాస్ కోర్ట్ స్మాష్‌లతో ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి 16-16 వద్ద స్కోరు సమం చేశారు. ఆ తర్వాత వరుసగా పాయింట్లు సాధించి 21-19తో తొలి గేమ్‌ను దక్కించుకున్నారు.

రెండో గేమ్‌లోనూ ఇద్దరి మధ్య పాయింట్ పాయింట్‌కు తీవ్ర పోటీ నెలకొంది. ఒకానొక దశలో 16-17తో ప్రత్యర్థి ఆధిక్యంలోకి వచ్చినప్పటికీ, సకాలంలో పుంజుకున్న లక్ష్య సేన్ వరుసగా పాయింట్లు సాధించి 21-18తో మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

డబుల్స్‌లో నిరాశ పరిచిన భారత జోడీలు:

సింగిల్స్‌లో లక్ష్య సేన్ విజయం సాధించగా, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో భారత షట్లర్లకు నిరాశ ఎదురైంది.

ధ్రువ్ రావత్ - కె. మనీషా జోడీ 21-16, 14-21, 14-21 తేడాతో చైనీస్ తైపీకి చెందిన 4వ సీడ్ యే హాంగ్ వీ - నికోల్ గొంజాలెస్ చాన్ జంట చేతిలో పోరాడి ఓడింది.

హరిహరన్ అమసకరుణన్ - తనీషా క్రాస్టో ద్వయం 7-21, 9-21 తేడాతో చైనాకు చెందిన టాప్ సీడ్ జయాంగ్ జెన్ బాంగ్ - వేయ్ యా జిన్ చేతిలో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది.

ఇంగ్లాండ్ ఎ సిరీస్‌కు 'ఇండియా ఎ' జట్ల ప్రకటన

- లిమిటెడ్ ఓవర్లకు అనుష్కా శర్మ.. మల్టీ డే మ్యాచ్‌కు మిన్ను మణి కెప్టెన్లు!

బలగం టీవీ, క్రీడా విభాగం:

ఇంగ్లాండ్ ఎ మహిళా జట్టుతో స్వదేశంలో జరగనున్న ఆల్-ఫార్మాట్ సిరీస్ కోసం బిసిసిఐ (BCCI) 'ఇండియా ఎ' జట్లను బుధవారం (నవంబర్ 11) ప్రకటించింది. లిమిటెడ్ ఓవర్ల సిరీస్ (టి20, వన్డే) కు కెప్టెన్‌గా అనుష్కా శర్మ (Anushka Sharma) ఎంపికవ్వగా, ఏకైక మల్టీ డే (Multi-day) మ్యాచ్‌కు మిన్ను మణి (Minnu Mani) సారథిగా వ్యవహరించనున్నారు.

ఈ సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. తొలుత పూణేలోని ఎంసీఏ స్టేడియంలో నవంబర్ 30, డిసెంబర్ 3 మరియు 6 తేదీల్లో మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరగనుంది. అనంతరం డిసెంబర్ 8, 11, 14 తేదీల్లో ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా మూడు వన్డేల సిరీస్ మరియు డిసెంబర్ 19 నుంచి ఏకైక మల్టీ డే మ్యాచ్ జరగనున్నాయి.

సిరీస్ షెడ్యూల్:

టి20 సిరీస్ (పూణే): నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6

వన్డే సిరీస్ (ముంబై): డిసెంబర్ 8, డిసెంబర్ 11, డిసెంబర్ 14

మల్టీ డే మ్యాచ్ (ముంబై): డిసెంబర్ 19 నుంచి

ప్రకటించిన భారత్ 'ఎ' జట్లు:

టి20 జట్టు:

అనుష్కా శర్మ (కెప్టెన్), మిన్ను మణి (వైస్ కెప్టెన్), బృందా దినేష్, తనిషా సింగ్, సానికా చాల్కే, నికి ప్రసాద్, జి కమలిని (వికెట్ కీపర్), షిప్రా గిరి (వికెట్ కీపర్), అమన్‌జోత్ కౌర్, శ్రేయాంక పాటిల్, వైష్ణవి శర్మ, ప్రేమా రావత్, సైమా ఠాకూర్, మోనికా పటేల్, కాష్వి గౌతమ్.

వన్డే జట్టు:

అనుష్కా శర్మ (కెప్టెన్), మిన్ను మణి (వైస్ కెప్టెన్), బృందా దినేష్, తనిషా సింగ్, ప్రియా పునియా, నికి ప్రసాద్, జి కమలిని (వికెట్ కీపర్), షిప్రా గిరి (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, శ్రేయాంక పాటిల్, అమీషా బహుకండి, షబ్నం షకీల్, సైమా ఠాకూర్, అక్షిత భగత్, కాష్వి గౌతమ్.

మల్టీ డే జట్టు:

మిన్ను మణి (కెప్టెన్), తేజల్ హసబ్నిస్ (వైస్ కెప్టెన్), శుభా సతీష్, ప్రియా పునియా, తనిషా సింగ్, పూర్వజ వెల్లేకర్, హెన్రియెట్టా పెరీరా, షిప్రా గిరి (వికెట్ కీపర్), ఉమా ఛెత్రి (వికెట్ కీపర్), శ్రేయాంక పాటిల్, సైమా ఠాకూర్, అక్షిత భగత్, అమీషా బహుకండి, హ్యాపీ కుమారి, షబ్నం షకీల్.

బాలిలో ప్రారంభమైన ఐసీసీ కీలక సమావేశాలు

- 2027–2031 డబ్ల్యూటీసీ మ్యాచులతో పాటు 2028–35 టోర్నీ విండోలపై చర్చ!

బలగం టీవీ, క్రీడా విభాగం:

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ICC) తన 2026 చివరి విడత బోర్డు, కమిటీ సమావేశాలను ఇండోనేషియాలోని బాలి వేదికగా బుధవారం (నవంబర్ 11) ప్రారంభించింది. నవంబర్ 15 వరకు జరిగే ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో మొత్తం 8 ఐసీసీ కమిటీలు పాల్గొననున్నాయి. ఈ సమావేశాల్లో ప్రధానంగా 2027-29 మరియు 2029-31 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC) సైకిళ్ల మ్యాచులను ఖరారు చేయడంతో పాటు, 2028 నుంచి 2035 వరకు జరగబోయే పురుషుల ప్రధాన ఐసీసీ ఈవెంట్ల విండోలను ఆమోదించనున్నారు.

ఫ్రాంచైజ్ లీగ్స్ నియంత్రణ, గవర్నెన్స్ రివ్యూ:

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న టీ20 ఫ్రాంచైజ్ లీగ్స్ వల్ల అంతర్జాతీయ క్రికెట్ వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేందుకు, లీగ్స్‌కు అనుమతులు ఇచ్చే నిబంధనలను బలోపేతం చేయడంపై 'ఫ్రాంచైజ్ లీగ్ రివ్యూ గ్రూప్' తన తొలి నివేదికను సమర్పించనుంది.

దీంతో పాటు ఐసీసీ పరిపాలనా విధానాన్ని సమీక్షించే 'గవర్నెన్స్ రివ్యూ కమిటీ' కూడా తమ సిఫార్సులను బోర్డుకు అందించనుంది. అలాగే ఆఫ్ఘనిస్తాన్ శరణార్థి మహిళా క్రికెటర్ల డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ తదుపరి చర్యలపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ బోర్డుకు నివేదిక ఇవ్వనుంది.



భవిష్యత్ క్రికెట్‌కు కీలక వేదిక – ఐసీసీ ఛైర్మన్ జే షా:

ఈ సందర్భంగా ఐసీసీ ఛైర్మన్ జే షా (Jay Shah) మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న విభిన్న బోర్డుల డైరెక్టర్లు, సీఈఓలు ఒకే వేదికపైకి వచ్చి ఆలోచనలు పంచుకోవడం వల్ల పరస్పర సహకారం పెరిగి క్రికెట్ భవిష్యత్తును సరైన దిశలో తీర్చిదిద్దేందుకు దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.

మరోవైపు ఇండోనేషియాలో క్రికెట్ వేగంగా విస్తరిస్తోంది. 'బాలి ఇంటర్నేషనల్ ఓవల్' గ్రౌండ్ నిర్మాణంతో పాటు, 2027 మహిళల టీ20 వరల్డ్ కప్ ఈస్ట్ ఆసియా-పసిఫిక్ క్వాలిఫైయర్ నిర్వహణకు ఆ దేశం సన్నాహాలు చేస్తోంది.